# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

సంపుటి: 02 | సంచిక: 30 | ఎడిటర్: మేనం శ్యామ్ | మంగళవారం 18-08-2026 | పేజీలు: 10



## సిరా చుక్క


బంచెన్ బ్రతుకు తెంచి...
గోల్కొండను గెలిచి!
తాళ్లు ఎక్కితే కాయకష్టం...
ఒళ్లు వంచితేనే బ్రతుకు,
కల్లు అమ్మితే కొద్దిపాటి కూలి...
ఆకలి తీరే వెతుకు!
అణచివేసే కాలంలో...
అలమటించే వేళలో,
తన రక్తాన్ని మళ్లించి...
తెగించి లేచాడు పాపన్న!
"కొడితే గోల్కొండ కోటను కొట్టాలి,
ఏలితే ఈ రాజ్యాన్నే ఏలాలి!"
అనిగర్జించిన ఆ బహుజన సింహం
అడుగుజాడల్లో, తెలంగాణ నేల మళ్లీ
రాజ్యాధికార కలలు కంటోంది!
రావు పోయి రెడ్డి వస్తేనేమి...
పాలకులు మారితేనేమి?
చెమట చిందించే బిడ్డలకు స్థానం ఏది?
బీసీల కష్టం పండే కాలం ఏది?
సింహాసనంపై బహుజనం
కూర్చునే రోజు ఏది?
పోరాడి సాధించుకున్న తెలంగాణలో,
మన శ్రమకు విలువ దక్కేది ఎప్పుడు?
స్వరాష్ట్రంలో మన హక్కుల జెండా
ఎగిరేది ఎప్పుడు?
అణచివేత సంకెళ్లు తెంచుకుని
అధికారం అందుకునేది ఎప్పుడు?
అణచబడిన కులాలన్నీ
ఒకటై నడిచిననాడు,
గోల్కొండ కోటపై
బహుజన జెండా ఎగిరిననాడు...
సర్దార్ సర్వాయి పాపన్న చూపిన తోవలోనే,
చరిత్ర మళ్లీ కొత్తగా రాయబడింది!
"బంచెన్" అన్న బానిస బ్రతుకు ముగిసింది,
బరి గీసి కొట్లాడే సమయం వచ్చింది!
ఆలోచనల పాపన్న బల్లెం పట్టి...
హక్కుల పోరు సలిపి,
పాపన్న గౌడ్ జయంతి సాక్షిగా
రాజ్యాధికారం సాధిద్దాం!

– ముచ్చూర్ సుమన్ గౌడ్....,
ఇనుగుర్తి ....

# ఆగస్టు 15కు ముందే భారీ ఉగ్రకుట్ర భగ్నం

- ఐఎస్ఐ మద్దతున్న షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను ఛేదించిన భద్రతా సంస్థలు
- దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో విస్తృత ఆపరేషన్లు
- 200 మందికి పైగా టెర్రర్ గ్రూప్ ఆపరేటివ్స్ అరెస్ట్
- ఐఈడీలు, గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు స్వాధీనం






**ప్రజా వాయిస్, న్యూఢిల్లీ:** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు భారత్‌లో భారీ ఉగ్రకుట్రను భద్రతా సంస్థలు విజయవంతంగా భగ్నం చేశాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ మద్దతున్న ఉగ్రవాది షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను భద్రతా సంస్థలు ఛేదించాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో 200 మందికి పైగా టెర్రర్ గ్రూప్ ఆపరేటివ్స్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

**14 రాష్ట్రాల్లో భారీ ఆపరేషన్..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు ఎలాంటి ఉగ్రదాడులకు అవకాశం లేకుండా భద్రతా సంస్థలు విస్తృతంగా తనిఖీలు, దాడులు నిర్వహించినట్లు అమిత్ షా తెలిపారు. ఐఎస్ఐ మద్దతుతో పనిచేస్తున్న షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరితో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

**ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం..**

భద్రతా సంస్థల ఆపరేషన్లలో భారీగా ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర హోం మంత్రి తెలిపారు. ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, సీసీటీవీ కెమెరాలు తదితర కీలక సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు.

**నియామకాలు, గూఢచర్యం..**

ఈ నెట్‌వర్క్‌లోని సభ్యులు కొత్త వ్యక్తులను నియమించడం, ఆన్‌లైన్‌లో తీవ్రవాద ప్రచారం నిర్వహించడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం, లాజిస్టిక్స్ సమకూర్చడం, గూఢచర్యానికి పాల్పడటం వంటి కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా ఆయుధాలు సేకరించడం, స్లీపర్ సెల్స్ ఏర్పాటు చేయడం, ఉగ్రవాద కార్యకలాపాలకు సహకరించడం వంటి ఆరోపణలు కూడా ఉన్నాయని ఎస్‌టీఎఫ్ సీనియర్ సూపరింటెండెంట్ అధికారి ప్రణవ్ కుమార్ పెగూ వెల్లడించారు.

**స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే కుట్రకు చెక్..**

ఆగస్టు 15ను లక్ష్యంగా చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా సంస్థలు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ల ద్వారా ఉగ్ర నెట్‌వర్క్‌ను ఛేదించడంతో పాటు, భారీగా అనుమానితులను అదుపులోకి తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేసేందుకు భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.



## సూపర్ స్పెషాలిటీకి 'టిమ్స్' సిద్ధం.!

- సనత్‌నగర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.1,126 కోట్లతో నిర్మాణం.. 1,082 పడకల భారీ ఆస్పత్రి
- 300 ఐసీయూలు.. 31 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు
- 37 విభాగాల్లో నిపుణుల సేవలు.. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** రాష్ట్ర రాజధానిలో అత్యాధునిక ప్రభుత్వ వైద్య సేవలకు మరో భారీ వేదిక సిద్ధమైంది. సనత్‌నగర్‌లో రూ.1,126 కోట్లతో నిర్మించిన మర్రి చెన్నారెడ్డి టిమ్స్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఓపీ కౌంటర్‌ను సందర్శించి వైద్య సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సాధారణ ఓపీ, ట్రయల్‌రన్ సేవలు కొనసాగగా.. ఇక నుంచి పూర్తిస్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం

మిగతా 2లో

## కలెక్టర్ సంతకం ఫోర్జరీ

- ప్రభుత్వ ఖాతాపై పోలీసుల ఫోకస్
- బ్యాంక్ మేనేజర్ అరెస్టు
- సంతకంలో తేడాలు గుర్తించిన డిఆర్డిఏ పిడి
- కలెక్టర్ ఫిర్యాదుతో చివ్వేంల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలింపు
- ఫోర్జరీ వెనుక ఉద్దేశమేంటి.?
- ఖాతాలో నిధుల లావాదేవీలపైనా పోలీసుల ఆరా

2లో




## భర్త హత్య కేసును ఛేదించిన మేడిపల్లి పోలీసులు

- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం
- పోలీసుల దర్యాప్తులో అసలు నిజం వెలుగులోకి
- భర్తను చీరతో చేతులు, కాళ్లు కట్టి కర్రతో దాడి చేసిన భార్య
- ఆస్పత్రికి తరలించినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణ
- నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన మేడిపల్లి పోలీసులు

**ప్రజా వాయిస్, మేడిపల్లి:** భర్త హత్య కేసును మేడిపల్లి పోలీసులు ఛేదించారు. తొలుత రోడ్డు ప్రమాదంగా నమోదైన కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సంఘటనా స్థలాన్ని పరిశీలించడం, పోస్టుమార్టం వైద్యుల అభిప్రాయం, సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడం ద్వారా అసలు విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. భర్తను హత్య చేసినట్లు తేలడంతో నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



**మద్యం సేవించి ఇంటికి రావడంతో గొడవ..**

పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 6న మృతుడు సత్యనారాయణ(51) నైట్ డ్యూటీ ముగించుకుని మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. అదే రోజు నిందితురాలు సునీత(44) తన రోజువారీ పనికి వెళ్లి మధ్యాహ్నం 1.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. అనంతరం సత్యనారాయణ మద్యం సేవించడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ సమయంలో భర్త తనను దూషిస్తూ మానసికంగా

మిగతా 2లో

## సీఎం ఇంటికే 22ఏ సెగ

- రేవంత్‌కు దమ్ముంటే నా పేరు చెప్పి మాట్లాడాలి
- నాపై ఆరోపణలకు ఆధారాలుంటే బయటపెట్టాలి
- పూజల పేరుతో బురదజల్లే కుట్ర పై హరీశ్‌రావు ఫైర్
- 22ఏ పేరుతో ప్రజలను గందరగోళంలోకి నెడుతున్నారు
- మా పోరాటంతోనే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ భేటీలు వాయిదా

2లో



## 92 లక్షల ఓట్లకు నోటీసులు

- ఎస్ఐఆర్ ముసాయిదా జాబితా విడుదల
- అన్‌మ్యాప్డ్ ఓటర్లకు నోటీసులు




- 2.64 కోట్ల మందితో ముసాయిదా జాబితా
- 73 లక్షల మంది ఏఎస్‌బీ జాబితాలోకి
- సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, సమాధానాలకు గడువు
- పేరు లేకుంటే ఫారం-6ఏ తో దరఖాస్తుకు అవకాశం

2లో

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఎన్యూమరేషన్ ప్రక్రియలో వివరాలు అందని, ఇతర కేటగిరీల్లో గుర్తించిన ఓటర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో ఏకంగా 92 లక్షల మంది అన్‌మ్యాప్డ్ ఓటర్లకు

మిగతా 2లో

## 14 ఏళ్ల బాలుడి ద్విచక్ర వాహనాల చోరీ .. 4 బైక్‌లు స్వాధీనం

- నెల రోజుల్లో 4 ద్విచక్ర వాహనాలు చోరీ చేసిన బాలుడు
- విక్రయించేందుకు వాహనాలను బహిరంగ ప్రదేశంలో దాచినట్లు వెల్లడి
- మేడిపల్లి క్రైమ్ టీమ్ చాకచక్యంగా బాలుడి పట్టివేత
- బాలుడిని జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపర్చనున్న పోలీసులు

2లో




## పందెం కోళ్ల స్థావరాలపై మేడిపల్లి పోలీసుల దాడి

- ప్రజావాయిస్ ఆపరేషన్‌కు మేడిపల్లి పోలీసుల సహకారం
- చనిపోయిన కోళ్లు, రూ.3 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఆపరేషన్‌ను విజయవంతం చేసిన ఎస్‌హెచ్ఓ డి. జలందర్ రెడ్డికి ప్రజావాయిస్ సత్కారం
- మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను 'జీరో క్రైమ్ పోలీస్ స్టేషన్'గా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి

2లో





# సూపర్ స్పెషాలిటీకి 'టిమ్స్' సిద్ధం.!

**మొదటి పేజీ తరువాయి**

అందుబాటులోకి రానుంది.

### 1,082 పడకలు.. 300 ఐసీయూలు

పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయిలో వైద్యం అందించాలన్న లక్ష్యంతో టిమ్స్‌ను ఆధునిక వసతులతో తీర్చిదిద్దారు. మొత్తం 1,082 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఆస్పత్రిలో అత్యవసర, క్రిటికల్ కేర్ కోసం 300 ఐసీయూ పడకలను ఏర్పాటు చేశారు. సంక్లిష్ట శస్త్రచికిత్సల కోసం 31 మేజర్ ఆపరేషన్ థియేటర్లు సిద్ధం చేశారు.

### 37 వైద్య విభాగాలు..

గుండె, కిడ్నీ, కాలేయం, మెదడు వ్యాధులతో పాటు క్యాన్సర్, ట్రామా, అవయవ మార్పిడి వంటి కీలక సేవలు అందనున్నాయి. మొత్తం 37 ప్రధాన వైద్య విభాగాలకు చెందిన నిపుణులు సేవలందించనున్నారు. కార్డియాక్, రీనల్, న్యూరో, ట్రామా విభాగాల్లో ప్రత్యేక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లు ఏర్పాటు చేశారు.అధునాతన ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు అందుబాటులో ఉండటంతో వ్యాధి నిర్ధారణ, చికిత్స మరింత వేగంగా జరిగే అవకాశం ఉంది.

### గాంధీ.. ఉస్మానియాపై తగ్గనున్న భారం

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చే రోగులకు టిమ్స్ ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలు మరింత చేరువ కానున్నాయి. దీంతో గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై ఉన్న రోగుల ఒత్తిడి కొంత మేర తగ్గనుంది. పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి సనత్‌నగర్ టిమ్స్ కీలక అడుగుగా మారనుంది.

### వైద్యరంగంలో కొత్త మైలురాయి

భారీ పడకల సామర్థ్యం, అత్యాధునిక ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు, బహుళ వైద్య విభాగాలు, సూపర్ స్పెషాలిటీ సేవలతో సనత్‌నగర్ టిమ్స్ హైదరాబాద్ వైద్య రంగంలో మరో కీలక కేంద్రంగా అవతరించింది.డబ్బుంటేనే కార్పొరేట్ వైద్యం అన్న పరిస్థితికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఆస్పత్రిలోనే అత్యున్నత చికిత్స అందించాలన్న లక్ష్యానికి టిమ్స్ బలమైన అడుగుగా నిలవనుంది.

# కలెక్టర్ సంతకం ఫోర్జరీ

**ప్రజా వాయిస్,సూర్యాపేట:** జిల్లా కలెక్టర్ సంతకానికే ఫోర్జరీ ప్రభుత్వ నిధులతో ముడిపడిన బ్యాంకు ఖాతా విషయంలో చోటుచేసుకున్న ఈ వ్యవహారం సూర్యాపేట జిల్లాలో సంచలనంగా మారింది. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంతకాన్ని ఫోర్జరీ చేశారన్న ఆరోపణలపై కోటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ కోదూరు రఘు ప్రసాద్‌ను చివ్వెంల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం.

### సంతకంలో తేడాతో వెలుగులోకి..

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) పీడీ సన్యాసయ్య, కలెక్టర్ పేరిట ఉన్న ఉమ్మడి బ్యాంకు ఖాతాకు సంబంధించిన లావాదేవీలను పరిశీలిస్తున్న సమయంలో సంతకంలో వ్యత్యాసాలను గుర్తించినట్లు తెలుస్తోంది. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో అనుమానాలు బలపడ్డాయి. దీంతో కలెక్టర్ ఫిర్యాదు మేరకు ఈ నెల 16న చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు సమాచారం.

### ఖాతాలో ఏం జరిగింది..?

కలెక్టర్ సంతకం ఫోర్జరీకి అసలు కారణమేంటి ప్రభుత్వ ఖాతాలో ఎలాంటి లావాదేవీలు జరిగాయి నిధుల మళ్లింపునకు ప్రయత్నం జరిగిందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. బ్యాంకు రికార్డులు, ఖాతా లావాదేవీలు, సంతకాల వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

### దర్యాప్తుతో తేలనున్న అసలు కథ

ప్రభుత్వ నిధులతో ముడిపడిన ఖాతా కావడంతో ఈ ఘటనపై అధికార వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. ఫోర్జరీ వెనుక ఎవరి పాత్ర ఉంది ఏదైనా ఆర్థిక ప్రయోజనం కోసం ఈ చర్యకు పాల్పడ్డారా అన్న అంశాలపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దర్యాప్తు పూర్తయితేనే ఫోర్జరీ వెనుక ఉన్న అసలు ఉద్దేశం, ఖాతాలో జరిగిన లావాదేవీల పూర్తి వివరాలు బయటపడనున్నాయి.

# సీఎం ఇంటికే 22ఏ సెగ

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన పేరు చెప్పకుండా పరోక్షంగా ఆరోపణలు చేయడం పిరికితనమని విమర్శించారు. సీఎంకు నిజంగా దమ్ముంటే నా పేరు చెప్పి మాట్లాడాలి. ఆరోపణలకు ఆధారాలుంటే బయటపెట్టాలి. నేను లీగల్ నోటీసు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా అని సవాల్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

### సీఎం ఇంటికే నిషేధిత జాబితా

సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లు కూడా 22ఏ ప్రొహిబిషన్ జాబితాలో ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సొంత ఇంటికే సెగ తగలడంతోనే ప్రభుత్వంలో హడావుడి మొదలైంది. సీఎం పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. 22ఏ పేరుతో ప్రభుత్వం ఇష్టారాజ్యంగా భూములను నిషేధిత జాబితాలో చేరుస్తోందని ఆరోపించారు. ఏళ్ల క్రితం క్లియర్ అయిన భూములను సైతం మళ్లీ సీలింగ్ యాక్ట్ కింద చేర్చడం ఏమిటని నిలదీశారు.

### 30 శాతం కమీషన్ బహిరంగ రహస్యం

రెవెన్యూ శాఖలో 22ఏ నుంచి భూములను తొలగించేందుకు 30 శాతం కమీషన్ వసూలు చేస్తున్నారనేది బహిరంగ రహస్యమని హరీశ్‌రావు ఆరోపించారు. ముందుగా భూములను నిషేధిత జాబితాలో చేర్చి.. ఆ తర్వాత సవరణలు, సమీక్షల పేరుతో ప్రభుత్వం కొత్త డ్రామాలు ఆడుతోందని విమర్శించారు.

### దేవుడి పేరుతో చిల్లర రాజకీయం

తాను ఆధ్యాత్మిక భావనతో తమిళనాడులో శ్రీరంగనాథస్వామి ఆలయానికి, కర్ణాటకలో కొల్లూరు మూకాంబిక ఆలయానికి వెళ్లానని చెప్పారు. దేవుడి దర్శనానికి వెళ్లడాన్ని కూడా రాజకీయం చేయడం రేవంత్‌రెడ్డికే చెల్లిందన్నారు. తాను పూజలు చేసినట్లు సీఎం దగ్గర ఆధారాలుంటే వెంటనే బయటపెట్టాలని సవాల్ చేశారు.

### మా దెబ్బకే సమావేశాలు వాయిదా

బీఆర్ఎస్ పోరాటంతోనే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశాలు వాయిదా పడ్డాయని హరీశ్‌రావు అన్నారు. సమావేశాల వాయిదాతో సరిపెట్టకుండా తెలంగాణకు చెందిన ఏడు ప్రాజెక్టులను ఎజెండా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

### రైతుబీమాను ఆపేశారు


రాష్ట్రంలో 42.15 లక్షల మంది రైతులకు భరోసాగా ఉన్న రైతుబీమాను ఆగస్టు 13 నుంచి ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ఒక్కొక్కటిగా తొలగించడమే కాంగ్రెస్ లక్ష్యమని విమర్శించారు. కల్యాణలక్ష్మి పథకాన్ని కూడా ఉద్దేశపూర్వకంగా నీరుగార్చారని ఆరోపించారు.

### ఫోర్ బ్రదర్స్ పాలన

రేవంత్‌రెడ్డి పాలన కుటుంబ పాలన ఫోర్ బ్రదర్స్ పాలనగా మారిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఉద్యోగుల జీతాల నుంచి ఈహెచ్ఎస్ కోసం డబ్బులు కట్ చేస్తున్నా.. చికిత్స ఎక్కడ అందుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.తెలంగాణ ఉద్యమంలో తనపై 370 కేసులు ఉన్నాయని, పదవులను సైతం పక్కనపెట్టి పోరాడామని హరీశ్‌రావు గుర్తుచేశారు. మిలియన్ మార్చ్ సందర్భంగా ఈత రాకపోయినా హుస్సేన్‌సాగర్‌లోకి దూకానని చెప్పారు. తనపై సీఎం వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని, కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదని వ్యాఖ్యానించారు.

# నేడే సర్దార్ జయంతి..

- అణచివేతపై ఎగిసిన బహుజన విప్లవ జ్వాల
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రజా వాయిస్ ఘన నివాళి



**ప్రజా వాయిస్ డెస్క్, ప్రత్యేక కథనం** చరిత్రలో కొందరి పేర్లు రాజ్యాలను పాలించినందుకు గుర్తుండిపోతాయి.. మరికొందరి పేర్లు రాజ్యాధికారాన్ని ప్రశ్నించినందుకు చిరస్థాయిగా నిలిచిపోతాయి. తెలంగాణ గడ్డపై అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు రెండో కోవకు చెందుతుంది.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పాపన్న.. తన కాలంలో సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల కష్టాలను దగ్గరగా చూశాడని చారిత్రక, జానపద కథనాలు చెబుతున్నాయి. తాటి చెట్టు ఎక్కిన చేతులే కాలక్రమంలో కత్తి పట్టాయి. సామాన్యుడి జీవితాన్ని చూసిన వ్యక్తే.. సామాన్యుడి కోసం పోరాడే యోధుడిగా ఎదిగాడు.

### తాటి చెట్టు నుంచి తిరుగుబాటు బాటకు..

17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతం రాజకీయ అస్థిరత, సామంత ఆధిపత్యం, పన్నుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలం. ఈ నేపథ్యంలో పాపన్న సామాన్య ప్రజలను సమీకరించి స్వతంత్ర శక్తిని నిర్మించుకున్నాడని కథనాలు చెబుతున్నాయి. ఆయన పోరాటం వ్యక్తిగత అధికారానికా? లేక అణచివేతకు గురైన వర్గాలకు రాజకీయ స్థానం కల్పించడానికా? అనే అంశంపై మరింత చారిత్రక పరిశోధన అవసరం. అయితే ప్రజల జ్ఞాపకాల్లో మాత్రం పాపన్న సామాన్యుడి ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా నిలిచిపోయాడు.

### బహుజనులను ఏకం చేసిన శక్తి

యాదవులు, కుమ్మరులు, మంగళ్లు, మాల, మాదిగ, ముదిరాజ్ తదితర వర్గాలకు చెందిన ప్రజలను తన పోరాటంలో భాగస్వాములను చేశాడనే ప్రజా, సామాజిక చరిత్ర కథనాలు ఉన్నాయి. అధికార కేంద్రాలకు దూరంగా ఉన్న వర్గాలను ఏకం చేసి సైనిక శక్తిగా మలచడం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనంగా భావిస్తారు.

### కోటలు కట్టి స్వపరిపాలనకు బాటలు

పాపన్న జీవితంతో ఖిలాషాపూర్ కోటకు ప్రత్యేక అనుబంధం ఉంది. వ్యూహాత్మక ప్రాంతాల్లో కోటలను నిర్మించి తన ఆధిపత్యాన్ని విస్తరించుకున్నాడని చరిత్రకథనాలు చెబుతున్నాయి. కోటలు ఆయన రాజకీయ, సైనిక శక్తికి ప్రతీకలుగా నిలిచాయి. ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలనే భావనకు పాపన్న పోరాటం ప్రతీకగా మారింది.

### పన్నుల భారానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన

పేదలు, రైతులు, చేతివృత్తుల వారిపై ఉన్న పన్నుల భారానికి వ్యతిరేకంగా పాపన్న పోరాడినట్లు అనేక కథనాలు ఉన్నాయి. అయితే అప్పటి పన్నుల వ్యవస్థ, ఆయన పరిపాలనకు సంబంధించిన పూర్తి వివరాలపై మరిన్ని ప్రాథమిక ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది.దక్కన్ రాజకీయాల్లో మొఘల్ ప్రభావం బలంగా ఉన్న సమయంలో స్థానికంగా ఎదిగిన పాపన్న శక్తి అప్పటి అధికార వ్యవస్థకు సవాలుగా మారింది. పాపన్నపై దాడులు, కోటల ముట్టడులు, గెరిల్లా తరహా పోరాటాలకు సంబంధించిన చారిత్రక, జానపద కథనాలు ఉన్నాయి. 1709లో మొఘల్ పాలకుడు బహదూర్ షా పాపన్నకు సనద్ ఇచ్చి పాలకుడిగా గుర్తించాడనే వాదన కూడా ప్రస్తావించబడుతుంది. ఈ అంశాలపై చారిత్రక పరిశోధన అవసరం.

### వీరమరణం.. ఆలోచనకు మరణం లేదు

ఖిలాషాపూర్ కోట ముట్టడి, అంతర్గత ద్రోహం అనంతరం పాపన్న పోరాటం కొనసాగించినట్లు కథనాలు చెబుతున్నాయి. 1710లో ఆయన వీరమరణం పొందినట్లు విస్తృతంగా ప్రచారంలో ఉంది. ఒక మనిషి మరణంతో పోరాటం ముగిసినా.. ప్రజల్లో నాటుకున్న ఆలోచనకు అంతం ఉండదు. పాపన్న విషయంలోనూ అదే జరిగింది.పాపన్నతో ముడిపడిన ఏడు రంగుల జెండా, సమానత్వ భావనకు సంబంధించిన కథనాలు నేటికీ వినిపిస్తున్నాయి. వీటిని చారిత్రక ఆధారాలు, జానపద స్మృతి రెండింటి కోణంలో చూడాల్సిన అవసరం ఉంది.కాలం మారింది.. రాజ్యాలు మారాయి.. ప్రజాస్వామ్యం వచ్చింది. అయినా సామాజిక అసమానతలు, ఆర్థిక అంతరాలు, అవకాశాల్లో తేడాలు, ఆధిపత్య ధోరణులు పూర్తిగా తొలగిపోయాయా? అనే ప్రశ్న ఇంకా నిలిచే ఉంది.అందుకే పాపన్నను స్మరించుకోవడం అంటే కేవలం జయంతి వేడుకలు నిర్వహించడం కాదు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని గుర్తు చేసుకోవడం.. అణచివేతకు ఎదురు నిలిచే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం.. సామాజిక సమానత్వాన్ని కోరుకోవడం.. సామాన్యుడి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం.చరిత్రను నినాదంగా కాదు.. పరిశోధనగా చూడాలిపాపన్న చరిత్రలోని అనేక అంశాలు ప్రజా స్మృతిలో బలంగా ఉన్నాయి. వాటిని శాసనాలు, సమకాలీన పత్రాలు, మొఘల్ కాలపు రికార్డులు, స్థానిక చరిత్ర, జానపద సాహిత్యం వంటి ఆధారాలతో సమగ్రంగా పరిశీలించాలి. ఆధారాలతో ఆయన చరిత్రను మరింత బలంగా ప్రపంచానికి పరిచయం చేయడమే నిజమైన చరిత్ర గౌరవం.ఆగస్టు 18న పాపన్న జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం అంటే గతాన్ని గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు.. అన్యాయాన్ని ప్రశ్నించాలి.. అణచివేతను ఎదిరించాలి.. సమానత్వం కోసం నిలబడాలి.. సామాన్యుడి గౌరవాన్ని కాపాడాలి అనే విలువలను మరోసారి గుర్తుచేసుకోవడం.చరిత్ర పుటల్లో పాపన్న ఒక అధ్యాయం కావచ్చు.. కానీ ప్రజల జ్ఞాపకాల్లో ఆయన ఒక ప్రశ్న.అధికారం కొందరి సొత్తేనా.. లేక సామాన్యుడికీ పాలనలో భాగస్వామ్యం ఉండాలా..అణచివేతపై ఎగిసిన విప్లవ జ్వాలకు.. బహుజన ఆత్మగౌరవానికి.. సామాన్యుడి పోరాట స్ఫూర్తికి.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రజా వాయిస్ ఘన నివాళి.

# 92 లక్షల ఓట్లకు నోటీసులు

**మొదటి పేజీ తరువాయి**

నోటీసులు జారీ చేయనున్నారు.ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా.. గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన 2,64,87,214 మంది పేర్లతో ముసాయిదా జాబితా రూపొందించారు. అంటే ఎన్యూమరేషన్ అనంతరం 78.03 శాతం మంది ఓటర్లు ముసాయిదాలో కొనసాగారు.

### 92 లక్షల మందికి నోటీసులు

అన్‌మ్యాప్డ్ జాబితాలో ఉన్న 92 లక్షల మందికి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) పోస్టు ద్వారా నోటీసులు పంపించనున్నారు. తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలు, అర్హతను నిర్ధారించుకునేందుకు వారికి అవకాశం కల్పించారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 వరకు గడువు విధించారు. నిర్ణీత గడువులోపు స్పందించాల్సి ఉంటుంది.

### 73 లక్షల మంది ఏఎస్‌బీలో..

రాష్ట్రంలో మరో 73 లక్షల మంది ఓటర్లు ఏఎస్‌బీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) జాబితాలో ఉన్నట్లు సీఈవో తెలిపారు. ఓటరు గైర్హాజరు కావడం, చిరునామా మారడం లేదా ఒకటికంటే ఎక్కువ చోట్ల పేరు ఉండటం వంటి కారణాలతో ఈ జాబితాలో చేర్చినట్లు వివరించారు.

### పేరు లేకపోతే దరఖాస్తు

ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు లేకపోయినా అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఫారం–6ఏ ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దీంతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ పేరు ముసాయిదా జాబితాలో ఉందో లేదో పరిశీలించుకుని, అవసరమైతే నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు లేదా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.

# పందెం కోళ్ల స్థావరాలపై మేడిపల్లి పోలీసుల దాడి

**ప్రజా వాయిస్, మేడిపల్లి:** పందెం కోళ్ల స్థావరాలపై ప్రజావాయిస్ చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌కు మేడిపల్లి పోలీసులు సహకరించి విజయవంతం చేశారు. పందెం కోళ్లను నిర్వహిస్తున్న స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి, నిందితుల నుంచి చనిపోయిన కోళ్లతో పాటు రూ.3 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు. చట్టవిరుద్ధంగా పందెం కోళ్ల నిర్వహణకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు.



### ఆపరేషన్‌కు ఎస్‌హెచ్‌ఓ ప్రత్యేక సహకారం..

ప్రజావాయిస్ చేపట్టిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌ను విజయవంతం చేయడంలో మేడిపల్లి ఎస్‌హెచ్‌ఓ డి. జలందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. ప్రజావాయిస్ నుంచి అందిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని పోలీసులు దాడులు నిర్వహించి నిందితుల నుంచి కోళ్లు, నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించిన మేడిపల్లి పోలీసుల తీరును ప్రజావాయిస్ బృందం అభినందించింది.

### ఎస్‌హెచ్‌ఓ జలందర్ రెడ్డికి ప్రజావాయిస్ సత్కారం..

ఆపరేషన్ విజయవంతం కావడంలో సహకరించిన మేడిపల్లి ఎస్‌హెచ్‌ఓ డి. జలందర్ రెడ్డిని ప్రజావాయిస్ బృందం ఘనంగా సత్కరించింది. ప్రజావాయిస్ బ్యూరో చీఫ్ భాస్కర్ యాదవ్, మేడిపల్లి మండల రిపోర్టర్ సురేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా ఎస్‌హెచ్‌ఓను కలిసి అభినందనలు తెలిపారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజావాయిస్ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు.

### 'జీరో క్రైమ్ పోలీస్ స్టేషన్'గా తీర్చిదిద్దాలి..

మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను నేరాలకు తావులేని 'జీరో క్రైమ్ పోలీస్ స్టేషన్'గా తీర్చిదిద్దాలని ప్రజావాయిస్ బృందం కోరింది. ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు, పందెం కోళ్లు, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేసింది. మేడిపల్లి పోలీసుల సహకారంతో ప్రజావాయిస్ చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.




# భర్త హత్య కేసును ఛేదించిన మేడిపల్లి పోలీసులు

**మొదటి పేజీ తరువాయి**

వేధించినట్లు నిందితురాలు పోలీసులకు తెలిపినట్లు సమాచారం.

### చీరతో చేతులు, కాళ్లు కట్టి కర్రతో దాడి..

భర్త ప్రవర్తనతో ఆగ్రహానికి గురైన సునీత.. అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. పథకం ప్రకారం సత్యనారాయణ చేతులు, కాళ్లను చీరతో కట్టి, సెంట్రింగ్ కర్రతో తలపై, శరీరంలోని ఇతర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణ స్పృహ కోల్పోయాడు.

### రోడ్డు ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం..

అనంతరం నిందితురాలు మృతుడి కుమారుడు నికిత్‌కు ఫోన్ చేసి.. తన తండ్రి వాహనం నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గాయపడినట్లు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన సత్యనారాయణను బోడుప్పల్‌లోని మెడిస్టార్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా.. రాత్రి 10.18 గంటలకు విధుల్లో ఉన్న వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

### సీసీ ఫుటేజీలతో అసలు నిజం వెలుగులోకి..

కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు పోస్టుమార్టం, వైద్యుల అభిప్రాయాన్ని సేకరించారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా ఎలాంటి రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఆధారాలు లభించలేదు. దీంతో నిందితురాలిని పోలీసులు విచారించగా.. భర్త తనను, పిల్లలను మానసికంగా వేధించడంతో అతడి చేతులు, కాళ్లను చీరతో కట్టి సెంట్రింగ్ కర్రతో దాడి చేసినట్లు తన నేరాన్ని వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

### హత్యకు ఉపయోగించిన కర్ర, చీర స్వాధీనం..

నిందితురాలు చూపించిన ప్రదేశం నుంచి మృతుడి చేతులు, కాళ్లు కట్టేందుకు ఉపయోగించిన చీరతో పాటు దాడికి ఉపయోగించిన సెంట్రింగ్ కర్రను పోలీసులు పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా సత్యనారాయణ హత్యలో నిందితురాలి ప్రమేయం స్పష్టంగా నిర్ధారణైనట్లు పోలీసులు తెలిపారు.

### ప్రమాద కేసు నుంచి హత్య కేసుగా మార్పు..

తొలుత రోడ్డు ప్రమాదానికి సంబంధించిన సెక్షన్ 106(1) బీఎన్ఎస్ కింద నమోదైన కేసును.. దర్యాప్తు అనంతరం హత్యకు సంబంధించిన సెక్షన్లు 103(1), 238 బీఎన్ఎస్‌గా మార్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలిని చట్ట ప్రకారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# 14 ఏళ్ల బాలుడి ద్విచక్ర వాహనాల చోరీ.. 4 బైక్‌లు స్వాధీనం



**ప్రజా వాయిస్, మేడిపల్లి:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. ఈ కేసుల్లో ఓ 14 ఏళ్ల బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు. బాలుడి నుంచి చోరీకి గురైన నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. జెలెందర్ రెడ్డి పర్యవేక్షణలో క్రైమ్ టీమ్ ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది.

### నెల రోజుల్లో 4 బైక్‌లు చోరీ..

చెంగిచెర్లకు చెందిన 14 ఏళ్ల బాలుడు గత నెల రోజుల వ్యవధిలో తన వ్యక్తిగత అవసరాల కోసం నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన వాహనాలను వెంటనే విక్రయించకుండా.. అనంతరం విక్రయించాలనే ఉద్దేశంతో ఓ బహిరంగ ప్రదేశంలో దాచిపెట్టినట్లు బాలుడు పోలీసులకు వెల్లడించినట్లు తెలిపారు.

### విశ్వసనీయ సమాచారంతో పట్టివేత..

విశ్వసనీయ సమాచారం ఆధారంగా మేడిపల్లి క్రైమ్ టీమ్ బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకుంది. అతడు దాచిపెట్టిన నాలుగు చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా వాహనాల చోరీకి సంబంధించిన మరిన్ని వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

### క్రైమ్ టీమ్‌కు ఉన్నతాధికారుల అభినందనలు..

ఈ ఆపరేషన్‌లో డీఎస్ఐ శ్రీను, ఏఎస్ఐ బాలసింగ్, హెచ్‌సీలు సునీల్, రాము, పీసీలు మహిపాల్, వినోద్, హరిబాబు, శివకుమార్, డబ్ల్యూపీసీ విశాలి పాల్గొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి నాలుగు చోరీ వాహనాలను స్వాధీనం చేసుకున్న మేడిపల్లి క్రైమ్ టీమ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

### జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరు..

దర్యాప్తు పూర్తి చేసిన అనంతరం చట్ట ప్రకారం బాలుడికి నోటీసు జారీ చేసి, తదుపరి న్యాయపరమైన చర్యల కోసం గౌరవనీయ బాల న్యాయ బోర్డు ఎదుట హాజరు కావాలని ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు. మైనర్లను నేరాలకు దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసులు సూచించారు.




# పేదలకు విద్యను దూరం చేసే కుట్ర

- ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ సెక్రటరీ వడ్ల శ్రీకాంత్
- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

**ప్రజావాయిస్/షాద్‌నగర్:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా నడిపించే చర్యలను మరియు డిప్లొమా విద్యను సివిల్ యూనివర్సిటీల్లో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ సెక్రటరీ వడ్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన విద్యా విధానం సాంకేతిక శిక్షణ కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు షాద్నగర్ చౌరస్తాలో విద్యార్థులతో భారీ ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ముఖ్యంగా పేద, మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో అండగా ఉన్నాయని తెలిపారు. వీటిని ఇతర వ్యవస్థల్లో విలీనం చేయడం లేదా పీపీపీ విధానం ద్వారా ప్రైవేట్‌పరం చేయడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సాంకేతిక విద్య అందని ద్రాక్షలా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రధాన డిమాండ్లు జీఓ నెంబర్ 97 లో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలి పాలిటెక్నిక్ కాలేజీలను యూనివర్సిటీల్లో విలీనం చేసే ఉద్దేశం లేదని స్పష్టమైన హామీ ఇవ్వాలి మరియు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పాత్రను యథావిధిగా కొనసాగించాలి అధ్యాపకులు సిబ్బంది సర్వీస్ నిబంధనలకు సంపూర్ణ రక్షణ కల్పించాలి ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో అధ్యాపక పోస్టులు భర్తీ చేసి, ల్యాబ్స్, హాస్టల్స్, మౌలిక వసతులను మెరుగుపరచాలి.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్, చరణ్, రాంచరణ్,ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, బబ్లు, రాజేష్, రాకేష్, భాను వంశీ, విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఆవరణలో టేకు చెట్లు మాయం!?

- దొంగిలించిన వ్యక్తి అని తెలిసిన పట్టించుకోని సెక్రెటరీ!
- ఎంపీడీవో గారికి తెలియజేశామంటూ మీడియా ప్రతినిధికి వివరణ?
- స్థలం దాత నరికాడంటూ గ్రామంలో భారీగా ప్రచారం!
- ప్రభుత్వ కార్యాలయాల్లో వస్తువులు దొంగిలించబడ్డ పట్టించుకోరా! అంటూ విమర్శలు
- సర్కార్ వస్తువులపై చిన్న చూపు చూపుతున్న అధికారులు




**ప్రజా వాయిస్ అశ్వారావుపేట** ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో ఆయా శాఖ అధికారులకు అంటి అంటున్నట్లుగా ముట్టి ముట్టినట్లుగా వ్యవహరించడం తీరుపై సర్వత్ర విమర్శలు లేవనెత్తుతుంటాయి. మాది కాదు మాకే సంబంధం అంటే కొందరు పూర్తిగా బాధితులను మరిచి యధావిధిగా విధి నిర్వహణలో కొనసాగిస్తుంటే ప్రజలు మాత్రం ఇటువంటి ధోరణి మానుకోవాలని ప్రభుత్వ ఆస్తులపై అధికారులకు హక్కు ఉండదా! అంటూ భారీ స్థాయిలో తీవ్రంగా విమర్శించే ఘటనలో మండలంలో సంచలన సృష్టిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి మండల పరిధిలో పెంట్లం గ్రామ పంచాయితీ కార్యాలయంలోని వేల రూపాయల టేక్ వృక్షాన్ని గత కొన్ని రోజుల క్రితం కొందరు వ్యక్తులు చోరీ చేయడం గ్రామంలో ఓ సంచలనంగా మారింది. ఇటువంటి విషయం అధికారులు రహస్యంగా ఉంచటంతో సోషల్ మీడియాలో చక్కెర కొట్టి వేల రూపాయల టేకు చెట్టు దొంగలిచ్చిన వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని ప్రజలు భారీ స్థాయిలో గుసగుసలాడుతున్నారు. నిజానికి ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు? అసలు దొంగలను కనిపెట్టలేదా! తెలిసి వదిలేశారా! అసలు చెట్లు దొంగతనం జరిగిన విషయాన్ని మండల స్థాయి అధికారులకు తెలియజేయడం జరిగిందా? వారిపై మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోవడం గల కారణమేంటి? అంటూ పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా ఉంటే గత కొన్నాళ్ల క్రితం పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన ఓ దాత విరాళం ఇచ్చారని అప్పట్లో ఉన్న అధికార యంత్రాంగం అట్టి స్థలాన్ని స్వాధీనం పరుచుకొని పహరి గోడ మరియు కార్యాలయం నిర్మాణం చేపట్టి పదులు సంవత్సరాలు కావస్తున్న నేడు చెట్టును దొంగలించాలనుకున్న వ్యక్తి మాత్రం ఏనాటికైనా తన వశం చేసుకోవాలని ఎవరూ లేని సమయాన అది కూడా సెలవు దినాలలో యదేచ్చగా చెట్టును నరికి తమ ఇంటికి తరలించినట్లు ఆ నోట ఈ నోట భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఎప్పుడో గత కొన్నాళ్ల క్రితం దానం చేసిన దాత మరలా ఆ చెట్టుపై ఎందుకు కన్నేసినట్లు అన్న సందేహాలు సైతం ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా అన్నపరెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామ సమీపంలో ఉన్న పంచాయితీ కార్యాలయంలోని వేల రూపాయలు విలువ చేసే టేకు చెట్టును నరికి దొంగలించిన వ్యక్తులను సిబ్బంది శిక్షిస్తుందా? వారిపై చర్యలు తీసుకుంటుందా? ఇట్టి విషయం సర్పంచ్ కు కూడా తెలియకుండానే జరిగిందా! సర్పంచి దగ్గరుండి నరికిచ్చారా! అన్న సందేహాలు సైతం ప్రజల్లో మొలకెత్తుతున్నాయి. ఇది ఎలా ఉంటే గత వారం రోజుల కింద దొంగిలించబడిన భారీ వృక్షాన్ని చోరీచేసిన వ్యక్తులకు అధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు నేటికీ అందలేదంటే దానికి కారణం అధికారులకు కూడా చెట్టును దొంగిలించే విషయం తెలిసి ఉంటుందా? వారికి కూడా సహకరించారా? అంటూ గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయితీ సిబ్బంది చొరవ తీసుకొని చెట్లను కాజేసిన వ్యక్తులపై ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం శిక్షించాలంటూ గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ఇట్టి విషయంపై పంచాయతీ సెక్రెటరీ వెంకటమ్మ చరవాణి ద్వారా వివరణ కోరగా చెట్టును నరికిన మాట వాస్తవమేనని అది కూడా గత వారం రోజుల క్రితమే నరికారని ఎవరు నరికారు తెలియదని సెలవు దినాలలో వారు దొంగిలించటం జరిగిందని ఇట్టి విషయంపై ఆరా తీస్తున్నామని అన్నపురెడ్డిపల్లి మండల ఎంపీడీవో గారి కూడా సమాచారం అందించామని ఇట్టి విషయాన్ని సర్పంచ్ ద్వారా దొంగిలించ వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చే విధానాన్ని గురించి ఆలోచిస్తున్నామని జరిగి వారం రోజులు కావస్తున్న దానిపై ఎలాంటి ఫిర్యాదు చేయలేదని నేడు సోమవారం నాడు చర్యలు తీసుకొనుటకు ప్రయత్నం కొనసాగిస్తున్నామని తెలపడం జరిగింది.



# కల్లు విక్రయాలపై నిఘా ఏది?

- కల్లులో ఏం కలుపుతున్నారో ఎవరికీ తెలియదు.
- అధికారుల తనిఖీలు ఎక్కడ?
- ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?
- వికారాబాద్ జిల్లాలో గతంలో జరిగిన ఘటనలు అనేకం

**ప్రజావాయిస్/ వికారాబాద్ జిల్లా బ్యూరో:** వికారాబాద్ జిల్లాలో కల్తీకల్లు సరఫరాపై అనుమానాలు వ్యక్తమవుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ మాత్రం కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కల్లు విక్రయ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? కల్లులో ఏ పదార్థాలు కలుపుతున్నారు? అనే విషయాలపై వినియోగదారులకు స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.గతంలో జిల్లాలోని పలు గ్రామాల్లో కల్తీకల్లు సేవించి కొందరు మృత్యువాత పడగా, మరెంతో మంది అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రమాదాలు జరిగిన తర్వాతే స్పందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**కల్తీపై కఠిన నిఘా ఏదీ?**


కల్లు విక్రయ కేంద్రాల్లో నాణ్యతను నిరంతరం పరీక్షించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, తనిఖీలు కేవలం అప్పుడప్పుడు నిర్వహించడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కల్లు నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా?**

కల్లు పేరుతో అనుమానాస్పద పదార్థాలు కలిపి విక్రయిస్తే అది ప్రజల ఆరోగ్యంతో చెలగాటమే అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు వినియోగించే వారి ఆరోగ్య భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.ఘటనలు జరిగే వరకు వేచిచూడొద్దుగత ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని ముందస్తు తనిఖీలు ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కల్తీకల్లు తయారీ, సరఫరా, విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కబ్జాదారులకు 'రెవెన్యూ' అభయం?

- గ్రామ అవసరాల భూములకు దిక్కులేదు
- ఆక్రమణదారులకు తిరుగులేదు!
- దున్నపోతు మీద వర్షం పడ్డట్టు.. అధికారుల వవ్వారం
- కలెక్టరేట్‌ను ఆశ్రయించిన మాజీ సర్పంచ్, అయినా కూడా ఫలితం లేదు



**ప్రజా వాయిస్ ముత్తారం** ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధికి ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల చేతుల్లో బందీ అవుతున్నాయి. గ్రామ అవసరాల కోసం కేటాయించాల్సిన స్థలాలను అధికారులు నిరాకరిస్తూ, మరోవైపు ఆక్రమణదారులకు మాత్రం పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ శాఖ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి జిల్లా ముత్తారం (మంథని) మండలం ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ ఆధ్వర్యంలో బాధితులు నేరుగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించ ఫలితం లేదు.

**అధికారుల నిర్లక్ష్యం.. కబ్జాదారులకు వరం**

ఖమ్మంపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్లు 615, 617, 618 లలో సుమారుగా 1000 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, గ్రామ అవసరాలకు మాత్రం కేటాయించడం లేదని గ్రామీణులు ఆరోపిస్తున్నారు. యువత ఆటస్థలం, రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం, ఉమ్మడి అవసరాలకు స్థలం కేటాయించాలని తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే సమయంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ఇతరులకు అమ్ముకుంటూ రియల్ ఎస్టేట్ దందా నడిపిస్తున్నారని, వారికి రెవెన్యూ అధికారులు అభయహస్తం ఇస్తున్నారని మండిపడుతున్నారు. అన్యాక్రాంతమైన వేయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలి. ప్రభుత్వ భూమిలో పట్టాలు పొందిన రైతుల వివరాలు, మిగులు భూమి లెక్కలను గ్రామసభలో స్పష్టంగా వివరించాలి. గ్రామసభ తీర్మానం మేరకు మిగులు భూమిని గ్రామాభివృద్ధికి, భూమి లేని నిరుపేదలకు పట్టాల రూపంలో కేటాయించాలి. అక్రమ కబ్జాలను ప్రోత్సహిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ అధికారుల తీరుపై విసిగిపోయిన గ్రామీణులు, తమకు న్యాయం చేసి గ్రామ భూములను కాపాడాలని కలెక్టర్ ని వేడుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇకనైనా కలెక్టర్ ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగిన ఆదేశాలు జారీ చేస్తారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


# నాళా ఆక్రమణలతో ప్రజల అవస్థలు

- పట్టించుకోని మునిసిపల్ అధికారులు
- అధికార పార్టీ ఎటు ఉంటే అటు వెళ్లే మాజీ కౌన్సిలర్ నిర్వాకం
- కాంగ్రెస్ జెండా మోసిన మాకే ఇన్ని కష్టాల గంగాధరి సమ్మయ్య
- మంత్రి శ్రీధర్ బాబు మీరే మాకు న్యాయం చేయాలి
- కాంగ్రెస్ జెండా పట్టి నందుకు మాకు ఇంత అన్యాయం జరగాలా?



**ప్రజా వాయిస్ మంథని** మంథని మునిసిపాలిటీ పరిధిలో ప్రభుత్వ నాళాను ఆక్రమించి మూసివేయడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై మునిసిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానిక నివాసి గంగాధర్ సమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీపతి బాణయ్య వైస్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ నాళాను ఆక్రమించి, దాని సహజ మార్గాన్ని మళ్లించి పూర్తిగా మూసివేశారని ఆరోపించారు. దీనిపై గతంలో మునిసిపల్ అధికారులు, స్థానిక మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన యంత్రాంగం ఆక్రమణలను తొలగించిందని తెలిపారు. అయితే, ఆ తర్వాతి కాలంలో కమిషనర్ బదిలీ కావడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన అధికారులు మునిసిపల్ ట్రాక్టర్లనే ఉపయోగించి నాళాను మళ్లీ కప్పేయడం దారుణమని పేర్కొన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని, అంతా కుమ్మక్కై నాళా ఆక్రమణకు సహకరిస్తున్నారని మండిపడ్డారు. వర్షం మరియు మురుగు నీరు ఇళ్లలోకి చేరుతుండటంతో తీవ్ర దుర్గంధం నడుమ నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. బాధితుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, తమ ఇళ్లను లేదా భూములను మునిసిపాలిటీ లేదా ప్రభుత్వమే కొనుగోలు చేసి పరిహారం చెల్లిస్తే తాము వేరే ప్రాంతానికి వెళ్లిపోతామని, లేనిపక్షంలో వెంటనే నాళా ఆక్రమణలను తొలగించి సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.





# కూలీలపై కౌన్సెలర్ దాడి

- పొలం పనులకు వెళ్తే దౌర్జన్యం
- రక్షణ కల్పించాలని బాధితుల ఆవేదన

**ప్రజా వాయిస్ మంథని** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో అధికార బలం ప్రదర్శిస్తూ స్థానిక కౌన్సెలర్ తమపై దాడి చేసి, ప్రాణ బెదిరింపులకు దిగారని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. నాగారం గ్రామానికి చెందిన బాధితులు అనసూరి సతీష్, మంథని వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం...సోమవారం కూలి పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లగా, స్థానిక కౌన్సెలర్ పెంటరి రాజేందర్ అక్కడికి వచ్చి "ఈ పొలంలో పనులు ఎందుకు చేస్తున్నారు?" అంటూ తమపై ఆగ్రహం వ్యక్తం చేసి దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో దాడిని అడ్డుకోబోయిన పొలం యజమాని పాపయ్యను సైతం నిలదీసి పనులను బలవంతంగా నిలిపివేశారని తెలిపారు. "నేను కౌన్సెలర్‌ను... నా మాట మాత్రమే వినాలి" అంటూ తమను భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధితులు పేర్కొన్నారు.

**పోలీసులకు ఫిర్యాదు..**


ఈ ఘటనపై మంథని ఎస్ఐ, సీఐలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. రాజేందర్ నుంచి తమకు ప్రాణభయం ఉందని, ఈ విషయంలో తెలంగాణ మానవ హక్కుల కమిషన్‌ను (హెచ్‌ఆర్‌సీ) కూడా ఆశ్రయించనున్నట్లు వివరించారు. కౌన్సెలర్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కూలీలు కోరారు.



# సాంకేతికతతో విద్యా ఉద్యోగ అవకాశాలు సాధించండి

- ప్రభుత్వం ద్వారా బధిరులు విద్యార్థులకు 62 ఉచిత ఫోన్లు అందజేసినఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీరంగం మాధవి
- బధిరులు విద్యార్థులకు లాప్టాప్ లు అందించాలి
- బధిరులు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లగంటి రామకృష్ణ

మిర్యాలగూడ బధిరులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీరంగం మాధవి అధ్యక్షతన జరిగినటువంటి సమావేశంలో బధిరులు విద్యార్థులకు ఉచిత మొబైల్ ఫోన్ లు అందచేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం బధిరులకు ఇస్తున్నటువంటి ఉచిత మొబైల్ ఫోన్లను సద్వినియోగం చేసుకొని విద్యా ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని వారు కోరారు. బధిరులకు కమ్యూనికేషన్ చేసుకోవడానికి ఫోన్ ఒకటే మార్గం కనుక ఈ విధంగానైనా ప్రస్తుతం ఉన్నటువంటి విద్యా ఉద్యోగ అవకాశాల గురించి, వివిధ ప్రాంతాలను తెలుసుకోవడానికి ఈ ఫోన్ ఎంతగానో ఉపయోగపడుతుందని వాళ్ళు తెలియజేశారు.. ఈ ఫోన్ల ద్వారా నేటి కాలంలో జరుగుతున్నటువంటి సైబర్ క్రైమ్ లకు ఎలాంటి చెడు అలవాట్లు కు వెళ్లకుండా మంచి మార్గంలో వాటిని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని వాళ్ళు కోరారు. బధిరులు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లగంటి రామకృష్ణ మాట్లాడుతూ .. సి.జి.ఎ గ్రూప్ లో 34 మందికి మరియు హెచ్.ఈ.సి గ్రూప్ లో 28 మందికి సెకండ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థుల కు మొత్తం 62 మందికి ఉచిత ఫోన్ లు అందచేశారు. ధిరులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉచిత మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం చాలా ప్రతిష్టాత్మకంగా ఉన్నదని తెలియజేశారు.. నేటి సమాజంలో ఈ ఫోన్ అవసరం అందరికి ఉన్నదని.. అందులో ప్రత్యేకంగా బధిరులు విద్యార్థులకు కచ్చితంగా ఉండాలని వారు కోరారు.. రాబోయే రోజుల్లో ఫోన్లే కాకుండా ట్యాబ్లు, లాప్టాప్ లు కూడా విద్యార్థుల శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా, వారి తెలివితేటలు పెరగడానికి ఉపయోగకరంగా ఉంటాయి .. అవి కూడా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమం లో CGA గ్రూప్ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కట్ల వెంకటేశ్వర్లు, ఇరుగు మధుకర్.. బధిరులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు





# నిర్లక్ష్యం నీడలో గౌతమేశ్వర ఆలయం

- పూజలకు నోచుకోని నాగేంద్రుడు!
- స్వయంభూ ఆలయంలో నిలిచిపోయిన పూజలు
- చిత్తడిగా మారిన ప్రాంగణం.. సంచరిస్తున్న కోడెనాగులు
- నాగుల పంచమి నాడూ దేవుని దర్శనానికి భక్తుల జంకు

**ప్రజా వాయిస్ మంథని** మున్సిపాలిటీ పరిధిలో గోదావరి నదీ తీరాన స్వయంగా వెలసిన చారిత్రక గౌతమేశ్వర దేవాలయం అభివృద్ధికి నోచుకోక దీనావస్థలో కొట్టుమిట్టాడుతోంది. చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచే ఈ ఆలయంలోని నాగేంద్రుని ప్రతిబింబ విగ్రహాలు ఉండటం ఇక్కడి ప్రత్యేకత. అయితే, పాలకుల, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ చారిత్రక కట్టడం సరైన ఆదరణ లేక కళావిహీనంగా మారుతోంది.

**నాగుల పంచమి పర్వదినం.**

సాధారణంగా నాగేంద్రుడికి భక్తులు విశేష పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. కానీ, గౌతమేశ్వర ఆలయంలోని నాగేంద్రునికి ఆ భాగ్యం దక్కలేదు. కనీస అభివృద్ధి లేకపోవడంతో ఈ పవిత్ర దినాన సైతం ఆలయం వద్ద సందడి కరువైంది. నాగేంద్రుడికి పూజలు చేయలేకపోతున్నామని భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కోడెనాగుల సంచారంతో బెంబేలు..**

ఆలయ ప్రాంగణం, నాగేంద్రుని విగ్రహం ఉన్న ప్రాంతం నిర్వహణ లేక పూర్తిగా చిత్తడిగా మారింది. ఈ వాతావరణంలో నాగేంద్రుని విగ్రహం చుట్టూ నిజమైన కోడెనాగు పాములు సంచరిస్తుండటం భక్తులను కలవరపెడుతోంది. దీంతో అటువైపు అడుగు వేయాలంటేనే భక్తులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రాణభయంతో ఆలయం లోపలికి వెళ్లలేక, ఆ నాగేంద్రుని కృపకు నోచుకోలేక తీవ్ర నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఒక పక్క చారిత్రక ఆలయం అభివృద్ధికి ఆమడదూరంలో ఉండటం, మరోపక్క పాముల భయంతో కనీసం దర్శనం కూడా చేసుకోలేని పరిస్థితి నెలకొనడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, దేవాదాయ శాఖ స్పందించి, ఆలయ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని, భక్తులు నిర్భయంగా పూజలు చేసుకునేలా ఆవరణను శుభ్రపరచాలని కోరుతున్నారు.

# కూల్చివేతలపై అఖిలపక్షం వేయాలి

- రామగుండం ఎమ్మెల్యేను డిమాండ్ చేసిన సిపిఐ

**ప్రజా వాయిస్ గోదావరిఖని** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మున్సిపల్ అధికారులు ముందుగా కూల్చివేతలు జరిపి, ఆ తర్వాత మళ్లీ కట్టుకోమని నోటిమాటగా చెప్పి తిరిగి కూల్చివేయడం పరిపాటిగా మారిందని సిపిఐ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోశిక మోహన్‌లతో కలిసి ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, శనిగరపు చంద్రశేఖర్లు మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంసం నుంచి వికాసం వైపు వెళ్తున్నామని సీఎం చెప్తుంటే, రామగుండంలో మాత్రం వికాసం నుండి విధ్వంసం వైపు పయనిస్తున్నామని విమర్శించారు. ఎల్బీనగర్ కాంప్లెక్స్ కూల్చివేతకు ముందు సరైన విచారణ జరిపి ఉంటే స్ట్రక్చర్‌ను ధ్వంసం చేయాల్సిన అవసరం ఉండేది కాదని, బాధితులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తిలక్ నగర్ కాంప్లెక్స్ నిర్మాణంలో ప్యాకేజీలు ఇచ్చిన వారికే గదులు కేటాయించారని, నిజమైన బాధితులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. అక్రమార్కుల వివరాల తేల్చేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి నిజ నిర్ధారణ చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ థియేటర్, బస్టాండ్ కాలనీ, ఓల్డ్ అశోక్ తదితర ప్రాంతాల్లో బాధితులందరికీ న్యాయం జరిగే వరకు సిపిఐ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఆశాల నవీన్, అబ్దుల్ కరీం, చంద్రయ్య, మల్లేష్, సాదుల శివ, ఈశ్వర్, అనూప్ సాయి మరియు బాధితులు పాల్గొన్నారు.



# పిటిషన్ వేసింది రేవంత్ రెడ్డే!

- డాక్టర్ మెతుకు ఆనంద్ సంచలన వ్యాఖ్యలు
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగాలని ధరూర్ లో ధర్నా

**ప్రజావాయిస్/వికారాబాద్:** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగాలని డిమాండ్ చేస్తూ ధారూర్ మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం ధర్నా చేపట్టారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైకోర్టులో పిటిషన్ వేయించి పథకాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోంది. గత 10 సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ఇప్పుడు ఎందుకు ఆటం కాలు వస్తున్నాయి?అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి వ్యక్తిగత కేసుల కోసం లక్షలు ఖర్చు చేసి లాయర్ల ను పెట్టుకుంటారు. మరి పేదల సంక్షేమ పథకాల కోసం ఎందుకు బలమైన న్యాయ పోరాటం చేయడం లేదు? అని నిలదీశారు.పథకాలను ఆపే ప్రయత్నాలు చేస్తే పేదల తరపున బీఆర్ఎస్ పోరాడుతుంది. చేతనైతే వెంటనే కౌంటర్ దాఖలు చేసి వాదనలు వినిపించి పథకాలను కొనసాగించండి. చేతకాకపోతే బీఆర్ఎస్ లీగల్ టీంకు అప్పగించండి.. పథకాలు కొనసాగేలా మేము న్యాయపోరాటం చేస్తాం అని డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రూ.24.18 కోట్ల ప్రభుత్వ ధాన్యం పక్కదారి!

- రైస్ మిల్లు యజమానులతో సహా ఇద్దరి అరెస్ట్
- సుల్తానాబాద్‌లో వివరాలు వెల్లడించిన పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి

**ప్రజా వాయిస్ సుల్తానాబాద్** ప్రభుత్వానికి సంబంధించిన కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని పక్కదారి పట్టించి తీవ్ర ఆర్థిక నష్టానికి గురిచేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి తెలిపారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ జి.కృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (TGSCSCL) ఆధ్వర్యంలో KMS 2023-24 సంవత్సరానికి గాను సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లిలోని లక్ష్మి ఇండస్ట్రీస్‌కు కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్) కోసం 10,015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని అప్పగించారు. నిబంధనల ప్రకారం మిల్లు యాజమాన్యం 6,662.880 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కేవలం 1,577.289 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అందించి, మరొక 64.872 మెట్రిక్ టన్నులకు సమానమైన నగదు చెల్లించారు. తనిఖీల్లో వెలుగులోకి అక్రమాలు ఇంకా 5,020.719 మెట్రిక్ టన్నుల బియ్యం (7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం) బకాయి ఉండటంతో అనుమానం వచ్చిన సివిల్ సప్లైస్ అధికారులు ఈ నెల 6న మిల్లులో భౌతిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మిల్లు ప్రాంగణంలో ఉండాల్సిన ప్రభుత్వ ధాన్యం నిల్వలు పూర్తిగా మాయమైనట్లు గుర్తించారు. ధాన్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగం చేయడం ద్వారా ప్రభుత్వానికి రూ.24,18,59,070 మేర ఆర్థిక నష్టం కలిగించారని ప్రాథమికంగా నిర్ధారించారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీసీపీ హెచ్చరించారు.

# సేవకు సెల్యూట్.. పనితీరుకు ప్రశంస

- చేవెళ్ల డివిజన్ నుంచి ఉత్తమ సేవాపురస్కారానికి ఎంపికైన మొయినాబాద్ సీఐ మల్లిఖార్జున్ రెడ్డి
- ఇబ్రహీంపట్నం ఆక్టోపస్ క్యాంపస్‌లో సీపీ తరుణ్ జోషి చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరణ
- ఈ గౌరవం మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తుందని వెల్లడించిన సీఐ మల్లికార్జున్ రెడ్డి

**చేవెళ్ల/ప్రజావాయిస్:** విధి నిర్వహణలో నిబద్ధత.. ప్రజాసేవలో బాధ్యత.. శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతమైన పనితీరు.. ఇవే రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సీఐ మల్లికార్జున్ రెడ్డి సేవలకు గుర్తింపుగా నిలిచాయి. ఆయన విధి నిర్వహణను గుర్తించిన పోలీసు శాఖ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవా పురస్కారంతో గౌరవించింది.ఇబ్రహీంపట్నంలోని ఆక్టోపస్ క్యాంపస్‌లో శనివారం నిర్వహించిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీస్ పరేడ్‌లో సీపీ తరుణ్ జోషి చేతుల మీదుగా సీఐ మల్లికార్జున్ రెడ్డి,మొయినాబాద్ ఎస్బీ హెడ్కానిస్టేబుల్ రవీందర్,పవన్ కుమారులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చేవెళ్ల డివిజన్ నుంచి ఉత్తమ సేవా పురస్కారానికి మొయినాబాద్ నుండి ముగ్గురు ఎంపిక కావడం విశేషం.పోలీస్ అధికారిగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిచ్చినందుకు ఈ గౌరవం దక్కింది . విధి నిర్వహణలో నిబద్ధత, బాధ్యతాయుత వైఖరి, ప్రజలతో సమన్వయం, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన పనితీరును ఉన్నతాధికారులు గుర్తించారు.మల్లికార్జున్ రెడ్డికి ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కడంపై పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానికులు అభినందనలు తెలిపారు.అయితే ఈ గౌరవం మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తుందని సీఐ వెల్లడించారు.



# రైస్ మిల్లర్లను ఆదుకోవాలి

- పెరుగుతున్న ఖర్చులతో మిల్లర్లకు తీవ్ర నష్టం
- బాదం ప్రవీణ్. సీఎం రేవంత్ రెడ్డికి సమస్యల పరిష్కారానికి వినతి

**ప్రజా వాయిస్ ములుగు జిల్లా:/** తెలంగాణలో రైస్ మిల్ పరిశ్రమను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కోరారు. ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డికి మిల్లర్లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందించడంతోపాటు మిల్లర్లను భాగస్వామ్యం చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ధాన్యం సేకరణ, నిల్వ, బియ్యం తయారీ, పంపిణీ ప్రక్రియలో మిల్లర్లు అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు.

**నిల్వ ఆలస్యంతో నష్టం:**

మిల్లులకు ధాన్యం చేరిన తర్వాత బియ్యం సేకరణ ఆలస్యం కావడంతో ధాన్యంలో బరువు తగ్గడం, నాణ్యత దెబ్బతినడం జరుగుతోందన్నారు. డ్యామేజ్ బియ్యంతో క్వింటాకు రూ.600 నుంచి రూ.750 వరకు నష్టం వస్తోందని తెలిపారు.

**మిల్లింగ్ చార్జీలు పెంచాలి:**

విద్యుత్, కార్మికులు, యంత్రాల నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగాయని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో క్వింటాకు రూ.150 వరకు మిల్లింగ్ చార్జీలు చెల్లిస్తున్నారని, తెలంగాణలోనూ మిల్లింగ్ చార్జీలు పెంచాలని కోరారు.

**విద్యుత్ భారం తగ్గించాలి:**


ఆధునిక యంత్రాల వినియోగంతో మిల్లుల విద్యుత్ అవసరం గణనీయంగా పెరిగిందని తెలిపారు. 124 నుంచి 199 హెచ్‌పీ వరకు ఎల్‌టీ కేటగిరీలోనే విద్యుత్ సౌకర్యం కల్పించేలా నిబంధనలు మార్చాలని విజ్ఞప్తి చేశారు.

**జిల్లాలో గోదాములు నిర్మించాలి:**

ధాన్యం, బియ్యం నిల్వకు జిల్లాలో తగినన్ని గోదాములు నిర్మించాలని కోరారు. గోదాముల కొరతతో ఇతర జిల్లాలకు బియ్యం తరలించాల్సి వస్తోందని, రవాణా భారం పెరుగుతోందన్నారు.

**తడిచిన ధాన్యానికి వెసులుబాటు కల్పించాలి:**

అకాల వర్షాలతో తడిచిన, మొలకెత్తిన ధాన్యం నుంచి వచ్చే బియ్యాన్ని ఎగుమతులకు మాత్రమే పరిమితం చేసే నిబంధనలను సడలించాలని కోరారు. నిబంధనల కారణంగా మిల్లర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.రైస్ మిల్ పరిశ్రమను కాపాడి, మిల్లర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బాదం ప్రవీణ్ కోరారు.



# నిధులు కోట్లు.. పనులు తూతూమంత్రం

- డేంజర్ బెల్స్ మోగిస్తున్న రామగుండం మ్యాన్‌హోళ్లు!
- ఏడాదన్నరగా మార్కెట్ రోడ్డు ను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు
- రామగుండంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం
- ఎమ్మెల్యే పర్యవేక్షణ సున్నా
- అరకొర పనులతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు, ప్రజలు



**ప్రజా వాయిస్ గోదావరిఖని** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని కూరగాయల మార్కెట్, చికెన్-మటన్ మార్కెట్ ప్రాంతాల్లో కాంట్రాక్టర్ల 100% నిర్లక్ష్యం, కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ లోపం నిత్యం వందలాది మంది ప్రజల ప్రాణాల మీదికి తెస్తోంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి చేతులు దులిపేసుకున్న అధికారులు, దానికి అనుగుణంగా రోడ్డును మ్యాన్‌హోల్ స్థాయికి సమానంగా నిర్మించడంలో తీవ్ర తత్సారం చేస్తున్నారు. రోడ్డు కంటే మ్యాన్‌హోల్ మూతలు బాగా ఎత్తుగా ఉండటంతో ఆ ప్రాంతం మృత్యుకూపాల్లా మారింది. కూరగాయలు, మాంసం కొనుగోలు కోసం నిత్యం వందలాది మంది వినియోగదారులు, వ్యాపారులు ఈ మార్కెట్ ఏరియాకు వస్తుంటారు. అయితే, రోడ్డు మట్టానికి మ్యాన్‌హోళ్లు సరిగా లేకపోవడంతో నిత్యం వాహనదారులు వాహనాలు అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వెలుతురు సరిగా లేక ఈ ఎత్తైన మ్యాన్‌హోళ్లను ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే చెరువును తలపిస్తున్న రహదారి పరిస్థితి ఇలా ఉంటే, కొద్దిపాటి వర్షం కురిసినా రోడ్డుకు ఇరుపక్కలా భారీగా నీరు నిలిచిపోతోంది. సరైన డ్రైనేజీ ప్రవాహం, గ్రావిటీ లెవెలింగ్ లేకపోవడంతో వర్షపు నీరు ఎక్కడికక్కడే ఆగిపోయి చెరువులను తలపిస్తోంది. నీటి అడుగున ఎత్తైన మ్యాన్‌హోళ్లు కనిపించక వాహనదారులు మురుగునీటిలో పడిపోతున్నారు. ఏడాదిన్నరగా పారిశుధ్యం పడకేసింది! సుమారు సంవత్సరన్నర కాలంగా ఈ ప్రాంత సుందరీకరణను అధికారులు పూర్తిగా విస్మరించారు. 'ఎక్కడి చెత్త అక్కడే' అన్నట్లుగా మార్కెట్ ఏరియా మారింది. పారిశుధ్య నిర్వహణ లోపించడంతో మార్కెట్‌కు వచ్చే ప్రజలు, వ్యాపారులు తీవ్ర దుర్గంధం నడుమ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ దుర్వాసన వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రామగుండం కార్పొరేషన్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే రోడ్డును మ్యాన్‌హోల్ లెవెల్‌కు సరిచేసి, పారిశుధ్య పనులను వేగవంతం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజావాణికి ప్రజలే కరువు.. అధికారులదే నిర్లక్ష్యం

- ప్రచారం ఏదీ.. ప్రజలకు సమాచారమేదీ.?
- అధికారులు వచ్చారు.. అర్జీదారులు రాలేదు
- ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు కేవలం ఐదే..
- ప్రచారం లేక ప్రభుత్వ కార్యక్రమం నీరుగార్చారా.?

**ప్రజా వాయిస్, లక్షెట్ పేట :**ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి లక్షెట్ పేట లో వెలవెలబోయింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించినా.. ఫిర్యాదులు అందించేందుకు వచ్చిన ప్రజల సంఖ్య మాత్రం వేళ్లపై లెక్కించేంతే. మొత్తం ఐదు ఫిర్యాదులు మాత్రమే అందాయి.ప్రజావాణి నిర్వహిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో అధికారులు కనీస స్థాయిలోనూ ప్రచారం చేయకపోవడమే ఇందుకు కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యక్రమానికి అధికారులు హాజరైనప్పటికీ.. ప్రజలు మాత్రం కనిపించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజావాణి తేదీ, సమయం, వేదికపై ముందస్తుగా గ్రామాలు, వార్డుల్లో ప్రచారం చేయాల్సి ఉండగా.. ఆ దిశగా చర్యలు లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన వేదికే ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొనడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోందని విమర్శిస్తున్నారు.ఇకనైనా ప్రజావాణిపై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రతి గ్రామం నుంచి ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## కస్తూరిబా ఇంటర్ నూతన జూనియర్ కళాశాలను ప్రారంభించిన, మంత్రి వివేక, ఎంపీ రఘునందన్ రావు

- విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నంత స్థాయికి ఎదుగుతారు, చదువుతో పాటు క్రీడా రంగం ప్రయోజనం

ఆగస్ట్ 17 (ప్రజా వాయిస్) చేగుంట చేగుంట మండల్ రెడ్డిపల్లి లోని ప్రభుత్వ కస్తూరిబా నూతన జూనియర్ ఇంటర్ కళాశాలను, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మెదక్ ఎంపీ రఘు నందన్ రావు కలిసి ప్రారంభించారు, వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టంతో చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో పోటీ పడాలని, రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి డ్రాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు నూతన విద్యా బోధన చేసి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సోమవారం చేగుంట మండలం రెడ్డి పల్లి గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు తో,కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, ప్రపంచంలో మానవుడు తలుచుకుంటే సాధ్యం కాంతి ఏమీ లేదని అన్నారు. గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని, ప్రతి ఒక్కరికి సంస్కారం, ధ్యానం ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి రాజు, మండల పత్రిక అధికారి హేమ భార్గవి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ భవాని రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో భవయ్య, తాసిల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, వివిధ మండల శాఖ అధికారులు,వివిధ పార్టీ ల మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, సినియర్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణి.. వినేవారేరి..?



- ప్రతిష్టాత్మక కార్యక్రమానికి అధికారులు డుమ్మా!
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ ..
- ఉదయం 10 గంటలకు బదులు 11కు ప్రారంభం
- అగ్రికల్చర్ , విద్యుత్ శాఖల అధికారుల గైర్హాజరు..
- ఫిర్యాదుదారుల అసహనం

**ప్రజా వాయిస్ సైదాపూర్ :**–ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికే అధికారుల నుంచి స్పందన కరవైంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పలువురు అధికారులు గైర్హాజరయ్యారు. ముఖ్యంగా వ్యవసాయ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు అందుబాటులో లేకపోవడం విమర్శలకు తావిచ్చింది. ప్రజలు తమ సమస్యలతో కార్యాలయానికి వస్తే.. సమస్యకు సంబంధించిన శాఖ అధికారులే కనిపించకపోవడంపై ఫిర్యాదుదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

### - 10 గంటలకు బదులు 11 గంటలకు..

ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించాల్సి ఉంది. ఇందుకు సంబంధించి అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టమైన ఆదేశాలున్నాయి. అయినా సైదాపూర్‌లో మాత్రం ప్రజావాణి సుమారు గంట ఆలస్యంగా 11 గంటలకు ప్రారంభమైంది. ఉదయం 10 గంటలకే తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు కార్యాలయంలో వేచి ఉండాల్సి వచ్చింది. సమయం గడుస్తున్నా కార్యక్రమం ప్రారంభం కాకపోవడంతో పలువురు ఫిర్యాదుదారులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

### - సమస్యలతో వస్తే.. అధికారులు ఏరీ?

ప్రజావాణి అంటే ప్రజల సమస్యలను వినేందుకు సంబంధిత శాఖల అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండాల్సిన కార్యక్రమం. కానీ సైదాపూర్‌లో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపించింది. తమ సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజలు ఎవరిని ఆశ్రయించాలో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వ్యవసాయ, విద్యుత్ శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు సంబంధిత అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### భూ సమస్యలే అధికం..

సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 9 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా రెవెన్యూ, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నట్లు వెల్లడించారు. భూములకు సంబంధించిన వివాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజలు ప్రజావాణిని ఆశ్రయించారు. అయితే సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండాల్సిన సమయంలో గైర్హాజరు కావడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి.

### - శిక్షణ కలెక్టర్ హాజరు..
### - అధికారులు గైర్హాజర్..

ప్రజావాణి కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పి. హరి ప్రసాద్, ఐఏఎస్ పాల్గొన్నారు. ఉన్నతాధికారి స్వయంగా హాజరైన కార్యక్రమానికే కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. కొందరు అధికారులు మాత్రం కార్యక్రమానికి దూరంగా ఉండటంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారోనని స్థానికులు ఆసక్తిగా చూస్తున్నారు.

### - ఉత్తర్వులు ఉత్తుత్తివేనా?

ప్రజల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలనే అధికారులు పట్టించుకోకపోతే వాటి అమలు ఎవరు పర్యవేక్షిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజావాణికి సమయానికి హాజరు కావాల్సిన అధికారులు రాకపోవడం.. కార్యక్రమం సైతం నిర్ణీత సమయానికి ప్రారంభం కాకపోవడం.. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికార యంత్రాంగం చిత్తశుద్ధిని ప్రశ్నించేలా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### - ఇకనైనా కఠిన చర్యలు ఉంటాయా?

ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం అధికారుల ప్రాథమిక బాధ్యత. అలాంటి ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరైతే.. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రజావాణిని మొక్కుబడి కార్యక్రమంగా కాకుండా.. ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, ఇకపై ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# జగ్గారెడ్డిని పొగడ్తలతో ముంచేందుకేనా సీఎం వచ్చింది

- జిల్లా పర్యటనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమిటి,.?
- మంజూరు చేసిన నిధులు ఎన్ని....?
- ఆయన పర్యటనకు ఖర్చయిన నిధులలో సగం కూడా రాని నిధులు
- ఇంత అద్వానమైన సీఎం ఎప్పుడు జిల్లాకు రాలే



**ప్రజా వాయిస్ సంగారెడ్డి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు రావడంతో కోట్ల రూపాయల వరాలు కురిపిస్తారు అనుకున్నారు.... కానీ జిల్లా ప్రజలకు అది నీ రాశే ఎదురు అయింది. ఎందుకంటే ఏ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన ఆ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయడంతో పాటు నియోజకవర్గాల వారీగా అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించడం ఆనవాయితీ... కానీ ఆగస్టు 15న జిల్లా పరిటాలకు వచ్చిన రేవంత్ రెడ్డి మాత్రం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలకు సంబంధించి ఏ ఒక్క నియోజకవర్గానికి కూడా అభివృద్ధి పనుల కోసం కనీసం 10 లక్షల నిధులు కూడా మంజూరు చేయకపోవడం అయిన పర్యటన దేనికోసం చేశారు అన్నది చర్చించుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీకి 100 కోట్లు ఖర్చు చేసిన దొరకడని పొగడ్తలతో ముంచారు. జిల్లా పరిణయం కోసం అధికార యంత్రాంగం కట్ చేసిన 100 కోట్ల నిధులు జగ్గారెడ్డి పొగడ్తలతో ముంచేందుకు చేశారా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం మంజూరు చేసిన సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలపై పల్లెఎత్తి మాట కూడా మాట్లాడలేకపోయారు. అంతేకాకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు జరుగుతున్న అభివృద్ధి పనులు నిలిచిపోవడంపై ముఖ్యమంత్రి హోదాలో వాటిని పూర్తి చేయించే బాధ్యత మాది అని ప్రజలకు భరోసా ఇవ్వలేకపోయారు. దీనికి ప్రధాన కారణం అందరూ నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం చేవస్తా నుంచి రైపల్లి మీదుగా ఝూరసంఘం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వ హ్యాంలో నిధులు మంజూరై పనులు ప్రారంభించిన ఇంతవరకు పూర్తి కాలేదు. దానిపై స్థానిక జిల్లా మంత్రి కానీ, రెండు నీతి కొరకు సంబంధించిన ఎమ్మెల్యేలు కూడా ప్రస్తావించకపోవడం చూస్తే నియోజకవర్గ ప్రజల పట్ల ఏర్పాటు చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు.

### సింగూర్ నిర్వాసితులకు భరోసా ఏమిటి..

గత 40 సంవత్సరాల క్రితం ఉన్న లెనినో ప్రభావం కారణంగా తీవ్ర కరువు పరిస్థితి నెలకొంది. అదే పరిస్థితి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రస్తావించలేకపోయారు. సింగూర్ ప్రాజెక్టు మరమత్తులు.... వర్ధకాలువల్ల నిర్మాణాలతో ఆయకట్ట రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వారికి ప్రభుత్వపరంగా ఎంతోకొంత ఆర్థిక సాయం చేస్తామని ఎక్కడ ప్రకటించలేదు. ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం రెండు సంవత్సరాల కాలంలోనే వరద కాలువల నిర్మాణాలను పూర్తి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికి కనీసం ఐదు కిలోమీటర్ల పనులు కూడా పూర్తి చేయలేకపోయారు. దాదాపు ఇప్పటికే రెండు సంవత్సరాలు క్రాప్ హాలిడే ప్రకటించిన ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇవ్వలేకపోయేది. పైగా ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారో కూడా ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడం చూస్తే మరో రెండు సంవత్సరాలు గడిచిన పనిలో పూర్తి అయ్యేలా కనిపించడం లేదు. ప్రాజెక్టు వద్ద ఏదైతే గండి పడిందని మరమ్మతులు చేపట్టారో అక్కడ పనులు ప్రారంభించకుండా ప్రాజెక్టు చివరి భాగం నుంచి పనులు చేయడంతో ప్రాజెక్ట్ పనులు పూర్తి అయ్యేది ఇప్పట్లో కనిపించడం లేదు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన సింగూరు ప్రాంత రైతులకు సంబంధించిన ప్రస్తావని తీసుకురాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# పంచాయతీ కార్యదర్శిపై దాడి!

- కందనెల్లి తండా సర్పంచ్, కుమారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- లేని పక్షంలో విధులు నిర్వహించలేం
- స్పష్టం చేసిన పంచాయతీ కార్యదర్శులు

**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి తండా సర్పంచ్, ఆయన కుమారుడు ఈ నెల 14న మండల కార్యాలయంలోని ఎంపీడీవో ఛాంబర్‌లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులను విధి నిర్వహణలో ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ హరీష్, జిల్లా పంచాయతీ అధికారి తదితర అధికారులకు సోమవారం పంచాయతీ కార్యదర్శులు రిప్రజెంటేషన్ సమర్పించారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగులకు రక్షణ కల్పించాలి.విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు జరిగితే ఉద్యోగులు స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితి ఉండదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. సమస్యకు పరిష్కారం చూపకపోతే విధులు నిర్వహించడం కష్టమవుతుందని వారు స్పష్టం చేశారు.

# ముల్కనూర్లో 10వ శతాబ్దపు శాసనం

**ప్రజ వాయిస్ భీమదేవరపల్లి**...భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో పదో శతాబ్దపు శాసనాన్ని కొత్త తెలంగాణ బృందం సభ్యులు గుడికందుల కిషోర్, సిద్ధమల్ల రమేష్ గుర్తించారు. ముల్కనూరు గ్రామంలోని సహకార సంఘం వెనకాల ఒక చిన్న రాతి గుండు పై చెక్కి ఉన్న గణపతి, వేదభద్ర పీఠం మీద శివలింగం మరియు నంది, మహిషాసుర మర్దిని అర్ధ శిల్పాలు ఉన్నాయి. వాటిపై సూర్యచంద్రులు వాటి పైన పెద్దపెద్ద అక్షరాలతో లికించిన శాసనముంది . ఈ శాసనం యొక్క లిపి పదోవ శతాబ్దపు తెలుగు మరియు కన్నడ లిపిలో వివరాలు మితంగా ఉన్నాయని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ వెల్లడించారు. ఈ యొక్క శాసనంలో ముల్కనూరు ప్రస్తావన ఉండటం వలన పదో శతాబ్దపు కంటే ముందే ముల్కనూరు గ్రామానికి ముల్కనూర్ అనే పేరు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇటువంటి చారిత్రాత్మక శాసనాలను కాపాడుకోవాలని బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ వెల్లడించారు.





# వ్యథార్త జీవిత యథార్థ దృశ్యం..!

### వరి కోత మిషన్ వచ్చింది......
### కొడవలికి డిమాండ్ తగ్గింది! కాలం మారింది......
### కమ్మరి కొలిమి మాత్రం ఇంకా మండుతూనే ఉంది
### బతుకు భారమైనా.. వృత్తినే నమ్ముకున్న అశోక్......

**ప్రజా వాయిస్, మెదక్** మంజీర కాలువ పక్కన వ్యవసాయ పరికరాలకు రూపమిస్తున్న శ్రమజీవిఈ దృశ్యం చూస్తే మహాకవి శ్రీశ్రీ 'శ్రమైక జీవన సౌందర్యం' గుర్తుకురాక మానదుకాలం మారింది... వ్యవసాయం మారింది... రైతు చేతిలోని కొడవలి స్థానంలో భారీ వరికోత యంత్రాలు వచ్చాయి. ఒకప్పుడు పంట కోతల సీజన్ వచ్చిందంటే కమ్మరి కొలిమి దగ్గర తీరిక ఉండేది కాదు. కొడవళ్లకు పదును పెట్టేవారు... కొత్త కొడవళ్లు తయారు చేసేవారు... నాగళ్లు, గొడ్డళ్లు, ఇతర వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు ఎదురుచూసేవారు.ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.వరి కోత మిషన్ వచ్చింది... కొడవలికి డిమాండ్ తగ్గింది. కొడవలినే నమ్ముకున్న కమ్మరి బతుకూ భారమైంది!మెదక్ పట్టణంలోని మంజీర కాలువ పక్కన నేటికీ తన సంప్రదాయ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న అశోక్ జీవితం అందుకు నిలువెత్తు ఉదాహరణ.ఎండైనా... వానైనా... కొలిమిలో నిప్పు రాజేస్తాడు. ఇనుమును ఎర్రగా కాలుస్తాడు. సుత్తితో మోదుతాడు. తన చెమటను చిందిస్తూ వ్యవసాయానికి, మానవాళికి ఉపయోగపడే పనిముట్లకు రూపమిస్తాడు.ఒక ఇనుప ముక్క అతని చేతిలో కొడవలిగా మారుతుంది... మరోటి గొడ్డలిగా రూపుదిద్దుకుంటుంది... రైతు చేతికి ఉపయోగపడే పనిముట్టుగా తయారవుతుంది.కానీ ఆ పనిముట్టును తయారుచేసే చేతులకు మాత్రం తగినంత పని దొరకడం లేదు.యంత్రం గెలిచింది.. కొడవలి ఓడిందా?ఒకప్పుడు వరి కోతలకు వందలాది కొడవళ్లు అవసరమయ్యేవి. పంట కోతల సమయంలో వ్యవసాయ కూలీల చేతుల్లో కొడవళ్లు కనిపించేవి. వాటిని తయారు చేసే కమ్మరులకు కూడా ఉపాధి లభించేది.ఇప్పుడు గంటల వ్యవధిలో ఎకరాల పంటను కోసే హార్వెస్టర్లు వచ్చాయి. రైతుకు సమ యం ఆదా అవుతోంది. కూలీల కొరతకు పరిష్కారం లభిస్తోంది. ఆధునిక వ్యవసాయానికి యాంత్రీకరణ అవసరమే.కానీ అదే మార్పు వెనుక కనుమరుగవుతున్న సంప్రదాయ వృత్తుల జీవితాలను కూడా చూడాల్సిన అవసరం ఉంది.యంత్రం రైతు పొలంలోకి వచ్చిన ప్రతిసారీ... ఒక పాత పనిముట్టు అవసరం తగ్గుతోంది. ఆ పనిముట్టును తయారు చేస్తూ తరతరాలుగా జీవించిన కుటుంబాల ఆదాయమూ తగ్గుతోంది.కొలిమి మంటల్లో కనిపిస్తున్న బతుకు పోరాటంమంజీర కాలువ పక్కన అశోక్ పనిచేస్తున్న దృశ్యాన్ని ఒక్కసారి చూస్తే... అది కేవలం ఒక కమ్మరి పనిచేస్తున్న దృశ్యంలా కనిపించదు.అది శ్రమకు రూపం. చెమటకు చిత్రం. మారుతున్న కాలంతో పోరాడుతున్న ఒక సంప్రదాయ వృత్తిదారుడి జీవన దృశ్యం.కొలిమిలో ఎగిసే నిప్పు... సుత్తి దెబ్బకు వినిపించే శబ్దం... వేడెక్కిన ఇనుమును పట్టుకున్న చేతులు... చెమటతో తడిసిన శరీరం...ఈ దృశ్యం చూస్తుంటే మహాకవి శ్రీశ్రీ శ్రమజీవుల గురించి పలికిన భావాలు గుర్తుకొస్తాయి."కమ్మరి కొలిమీ... కుమ్మరి చక్రం..."అంటూ శ్రమనే జీవన సౌందర్యంగా కీర్తించిన శ్రీశ్రీ కవిత్వంలోని శ్రామిక ప్రపంచం... ఇలాంటి అశోక్‌ల జీవితాల్లో ఇప్పటికీ మన కళ్లముందు కనిపిస్తూనే ఉంది.మారింది సాంకేతికతే.. శ్రమ విలువ కాదువ్యవసాయంలో యంత్రాలు రావడం అభివృద్ధికి సంకేతం. వాటిని ఆపడం సాధ్యం కాదు... అవసరమూ లేదు. కానీ సాంకేతిక మార్పులతో ఉపాధి కోల్పోతున్న సంప్రదాయ వృత్తిదారులను కొత్త అవకాశాల వైపు నడిపించాల్సిన బాధ్యత సమాజంపై, ప్రభుత్వాలపై ఉంది.కమ్మరి వృత్తికి ఆధునిక పరికరాలు అందించడం, కొత్తరకాల వ్యవసాయ పనిముట్ల తయారీలో శిక్షణ ఇవ్వడం, స్వయం ఉపాధి పథకాలతో ఆర్థిక సహాయం అందించడం వంటి చర్యలు చేపడితే ఇలాంటి కుటుంబాలకు కొత్త జీవితం లభిస్తుంది.ఎందుకంటే...కొడవలికి డిమాండ్ తగ్గవచ్చు...కానీ దాన్ని తయారు చేసిన చేతుల నైపుణ్యానికి విలువ తగ్గకూడదు.యంత్రాలు రావచ్చు... కాలం మారవచ్చు... వృత్తుల రూపం మారవచ్చు...






కానీ ప్రపంచాన్ని ముందుకు నడిపించే శ్రమకు ప్రత్యామ్నాయం లేదు.మెదక్ మంజీర కాలువ పక్కన కొలిమి ముందు కూర్చొని ఇనుముకు రూపమిస్తున్న అశోక్‌ను చూస్తే ఒక్కటే అనిపిస్తుంది——ఇది ఒక కమ్మరి కథ మాత్రమే కాదు...కాలంతో పోరాడుతున్న వేలాది సంప్రదాయ శ్రమజీవుల కథ!ఇదే... వ్యథార్త జీవిత యథార్థ దృశ్యం!!

# రైతుల ధాన్యం పై'దోపిడి దందా'!

- రైతుల దగ్గర నుండి మొత్తం 16.330 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసిన నిర్వాహకులు
- 17.135 అంటే అదనంగా 850 క్వింటాల మిల్లులకు ధాన్యం తరలింపు
- నకిలీ రైతుల పేర్లతో ట్రాక్ షీట్లు
- ముఖ్యంగా మిల్లర్ల పాత్ర పై అనుమానం విచారణ జరపాలి
- 850 క్వింటాళ్ల ధాన్యం అదనంగా నమోదు
- రికార్డులు లేవంటున్న నిర్వాహకులు.. వీటి అంచనా దాదాపు 18 లక్షలు
- రైతుల ధాన్యంలో భారీ తేడాల పై ఫిర్యాదు
- గత నెలలో నూ ఇదే కేంద్రంపై కలెక్టర్ కు ఫిర్యాదు.
- సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి రైతులకు న్యాయం చేయాలి.
- ఏడునూతుల ఐకెపి కేంద్రంలోని కుంభ కోణంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.






**ప్రజా వాయిస్/కొడకండ్ల** (జనగామ జిల్లా)రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే ఐకేపీ కేంద్రాల్లో అక్రమాలకు తావులేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాలు, ధాన్యం లెక్కల్లో తేడాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది .ఫిర్యాదు పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఐకేపీ కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతుల ధాన్యం తూకాలల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, రైతులు తీసుకొచ్చిన ధాన్యం పరిమాణం, కేంద్రంలో నమోదు చేసిన లెక్కలు, తదుపరి తరలింపు సమయంలో ఉన్న బరువుల మధ్య తేడాలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. సుమారు 400 మంది రైతుల నుండి 16.330 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్లు రికార్డులో వచ్చినట్టు చూపించి అక్కడి వరకే రైతులకు డబ్బులు ఇచ్చారు. కానీ మిల్లుల నుంచి వచ్చిన ట్రక్ షీట్ ప్రకారం 17.135 క్వింటాల ధాన్యం వచ్చినాయని ఐకెపి నిర్వాహకులు ఇచ్చిన దానికి మిల్లులు వాళ్ళు ఇచ్చిన ట్రక్ షీట్ దాదాపు వాటి తేడా 850 క్వింటాల ధాన్యం తేడా వస్తుంది.850 క్వింటాల ధాన్యం విలువ దాదాపుగా 18 లక్షల రూపాయల విలువ ఉంటుంది. మరియు బస్తా ఒక్కంటికి కిలో నుండి రెండు కిలోలు అదనంగా తూకం వేసి అట్టి డబ్బులు కూడా నిర్వాహకులే తీసుకున్నారు. అని రైతులు ఆరోపిస్తున్నారు.ధాన్యం, 850 క్వింటాళ్ల వరకు ఉన్న పరిమాణం, అలాగే తూకాల్లో నమోదైన కిలోల వ్యత్యాసాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేయాలని రైతులు కోరుతున్నారు.ఫిర్యాదులో మరో ముఖ్యమైన ఆరోపణ ఏమిటంటే.. రైతుల ధాన్యాన్ని తూకం వేసే సమయంలో ఒక్కో రైతు ధాన్యంలో కిలోల చొప్పున తేడాలు వస్తున్నాయని కొందరి ధాన్యంలో గణనీయమైన వ్యత్యాసం నమోదవుతోందని పేర్కొన్నారు. కేంద్రం వద్ద నమోదైన బరువులు, ధాన్యం మిల్లుకు చేరిన తర్వాత నమోదయ్యే బరువులను అధికారులు సరిపోల్చితే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

### గత నెలలో నూ ఇదే కేంద్రంపై కలెక్టర్ కు ఫిర్యాదు. !

ఇది ఒక్కరోజు లేదా ఒక్కసారి వచ్చిన ఆరోపణ కాదని రైతులు చెబుతున్నారు. గత నెలలో కూడా ఇదే ఐకేపీ కేంద్రం నుంచి ధాన్యం తూకాలు, లెక్కల్లో అవకతవకలు జరిగాయని రైతులు ఆరోపించారు. అప్పట్లో బాధిత రైతులు ఈ విషయాన్ని జనగామ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అప్పటి రైతులకు ఒక్క రైతుకే న్యాయం జరిగినట్లు సమాచారం. అయినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించకముందే మరోసారి ఇలాంటి ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది.

### దీని వెనక మిల్లర్ల పాత్ర కూడా ఉంటుందని అనుమానాలు!

ధాన్యం ఐకేపీ కేంద్రంలో తూకం వేసిన దగ్గర నుంచి సంబంధిత రైస్ మిల్లుకు చేరే వరకు జరిగే ప్రక్రియపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో దీని వెనకాల మిల్లర్ల పాత్ర కూడా ఉండవచ్చనే సమాచారం నేపథ్యంలో కేవలం ఐకేపీ కేంద్రం సిబ్బందిపైనే విచారణ పరిమితం చేయకుండా, సంబంధిత మిల్లుల రికార్డులు, వే-బ్రిడ్జి తూకాలు, ధాన్యం స్వీకరణ రిజిస్టర్లు, రవాణా వివరాలను కూడా అధికారులు పరిశీలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### రికార్డులు బయటపెడితే అసలు నిజాలు వెలుగులోకి!

ఐకేపీ కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, తూకం రసీదులు, మిల్లులకు పంపిన ధాన్యం బరువులు, మిల్లులు స్వీకరించిన సమయంలో నమోదైన బరువులను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. రైతుల ధాన్యంలో తేడాలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### కలెక్టర్ స్థాయిలో సమగ్ర విచారణకు రైతుల డిమాండ్

రైతుల చెమటోడ్చి పండించిన ధాన్యంలో ఒక్క కిలో తేడా వచ్చినా ఆ నష్టం నేరుగా రైతుకే. గత నెలలో ఫిర్యాదు చేసినప్పటికీ మళ్లీ అదే కేంద్రంపై ఆరోపణలు రావడం సాధారణ విషయం కాదని రైతులు అంటున్నారు. గత ఫిర్యాదుతో పాటు తాజా ఫిర్యాదును కూడా కలిపి సమగ్ర విచారణ జరిపి, ఐకేపీ కేంద్రం సిబ్బంది నుంచి సంబంధిత మిల్లర్ల వరకు ఎవరి పాత్ర ఉన్నా వెలికితీసి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు ఈ వ్యవహారాన్ని వదిలిపెట్టేది లేదు.. తూకాల్లో అవకతవకలు జరిగితే బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలి అని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పేదలకు అన్యాయం చేస్తున్న రేవంత్ సర్కార్

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి
- కీసర తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ధర్నా

**ప్రజా వాయిస్/కీసర :** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కీసర ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఈ మహాధర్నా చేపట్టినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పేద కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వాటిని కొనసాగించడం ద్వారా అనేక కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారు కోరారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను లబ్ధిదారులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించే వరకు ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, బి ఆర్ ఎస్ కీసర గ్రామశాఖ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్, మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ,మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్,యువత అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్, హరి గౌడ్, రాజలింగం, ఎర్ర సాయిలు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# నేర నియంత్రణపై ఎస్పీ ఫోకస్

- పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి
- సైబర్ నేరాలు, డ్రగ్స్ , అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్ పి శరత్చంద్ర పవార్.

**ప్రజా వాయిస్,నల్గొండ జిల్లా**. జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు శిక్ష పడేలా పక్కా ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో కేసుల దర్యాప్తు, నేర నివారణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సమీక్షించారు.ప్రతి కేసులో ఈ-సాక్ష్య, CCTNS వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలని, ఆధారాలను పద్ధతిగా భద్రపరచాలని సూచించారు. పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచి బీట్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు.సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను మరింత విస్తరించి, ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఆర్థిక నష్టాన్ని అడ్డుకునే చర్యలు చేపట్టాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయంపై ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు జిల్లా సరిహద్దుల్లో ఇసుక, పీడీఎస్ బియ్యం తదితర అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను సానుకూలంగా విని, చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు.సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రావు, రవి కుమార్, లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇది జాతీయ జెండాకు గౌరవమా.... ఆ గౌరవం....?

- ఎందుకు ఇంత నిర్లక్ష్యం

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** జాతీయ జెండాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యంత గౌరవప్రదంగా చూస్తారు. అలాంటి జాతీయ జెండాను ఏకంగా రాష్ట్ర సీనియర్ మంత్రి అవమానించారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తన క్యాంప్ కార్యాలయంలో జెండాను ఎగిరేసే క్రమంలో కాళ్లకు చెప్పులు వేసుకుని ఆవిష్కరించారు. ఇది జాతీయ జెండాకు ఘోరమ అఘోరమా అనేది ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఉంది.



# ఉమ్మడి వరంగల్ లో రోజురోజుకు మితిమీరుతున్న ఉపసర్పంచ్, సర్పంచుల రౌడీయిజం?

- ఎమ్మెల్యేలే మా వైపు ఉన్నారంటూ, గ్రామాలలో బెదిరింపులు
- సర్పంచులు,ఉప సర్పంచ్ల తీరులతో గ్రామాలలో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు
- ప్రజావాణిలో దరఖాస్తు.. సంబంధిత అధికారుల చర్యలపై ప్రజల ఎదురుచూపులు...?

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** సాధన పల్లి గ్రామమ్,ఎనిమిదవ వార్డు మెంబెర్ పాలడుగుల శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ భర్త, బెదిరిస్తున్నాడని కలెక్టర్కు ఫిర్యాదు చేసాడు.03-08-2026 సోమవారం గ్రామపంచాయతీ నిధుల గురించి మీటింగ్ చర్చ జరిగింది అందులో కొన్ని నిధులు 2 సిసి కెమెరాలు 25000/-...రోడ్డు ప్రక్కన ఉన్న వృధా చెట్లను తీసివేయడానికి 1500 అక్కడ ఉన్న వారికి 2500 లిక్కర్ తాగడం కోసం అని మొత్తం 4000/- అని రాశారు అని....గ్రామంలో ఎనిమిది బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లు తీసుకొచ్చాము అని చెప్పి ఇప్పటివరకు ఒకటి కూడా తీసుకురాలేదు దాని గురించి నేను కార్యదర్శిని సర్పంచిని నిలదీయగా నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడమే కాకుండా...ఉపసర్పంచ్ భర్త ఫోన్ చేసి నువ్వు గ్రామపంచాయతీ లెక్కలు అడుగుతున్నావట కదా నువ్వు ఎవడివిరా అడగడానికి అంటూ అడుగుతే నన్ను అడుగు రా నిన్ను ఏ ల.... కొడుకు రా అడిగింది... నిన్ను వాడిని చంపుతా ల...కొడుకుల్లారా నన్ను ఎవ్వరు ఏం పీకలేరు ఫోన్ రికార్డు పెట్టు కోరా నువ్వు ఎవ్వడికైనా చెప్పుకో ఎక్కడికైనా వెళ్ళు నన్ను ఎవరు ఏం చేయలేరు... ఈ ఊరికి నేను ఉపసర్పంచిని నేను బాసు నిన్ను ఎవడైతే అడిగారో వాళ్ళ ఇంటికి కరెంటు రాకుండా చేస్తా వాళ్లను నిన్ను చంపుతా అని భయపెడుతున్నాడు అని తనకు ఎలాంటి హానీ జరిగినా అతనిదే పూర్తి బాధ్యత కావున నాయందు దయ తలచి అతనిపై ఉప సర్పంచ్ భర్త పై చట్టపరమైన చర్య తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన వార్డు మెంబర్. జిల్లా సంబంధించిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# ముచ్చెన్నెల జెండా ఒకటే అయినా కుల మతాల పేరుతో మనుషుల్లోనే విభజన

- 80 ఏళ్ల స్వాతంత్ర్యంలో మనమింకా రాజకీయ బానిసలమే!




ప్రజా వాయిస్, హుజూర్ నగర్, ఆగష్టు 15ఒకప్పుడు ఈ దేశం మొత్తం హిందువు, ముస్లిం, సిక్కు, క్రైస్తవుడు అనే తేడా లేకుండా అగ్రవర్ణం, అణగారిన వర్గం అనే భేదం లేకుండా అందరి నినాదం ఒక్కటై స్వేచ్ఛా భారతం కోసం అందరూ కలలు కన్నారు 1947 ఆగస్టు 15న ఆ కల నిజమైంది. బ్రిటిష్ జెండా దిగింది త్రివర్ణ పతాకం ఎగిరింది ప్రపంచానికి మనం స్వతంత్ర దేశంగా పరిచయమయ్యాం. దేశం ఒకటే, మన మాతృభూమికి ప్రాతినిధ్యం త్రివర్ణ జెండా ఒకటే అయినా మతం పేరుతో కులం పేరుతో మనుషుల్లో విభజన జరుగుతుంటే 80 ఏళ్ల స్వాతంత్రం అనంతరం మనం ఎక్కడ ఉన్నామనే ప్రశ్న ప్రతి భారత పౌరుణ్ని ఆలోచింపజేస్తుంది

### స్వాతంత్ర్యంతో కూడిన స్వేచ్ఛ ఉందా?

రాజ్యాంగం మనకు సమానత్వాన్ని ఇచ్చింది. చట్టం ముందు అందరూ సమానమే అని చెప్పింది. కానీ వీధుల్లో, సోషల్ మీడియాలో, ఎన్నికల ప్రచారాల్లో జరుగుతున్నది ఏమిటి?ఒకప్పుడు ఆంగ్లేయులను ఎదిరించడానికి గ్రామ గ్రామానా ఏకమైన ప్రజలు, ఇప్పుడు కులం పేరుతో, మతం పేరుతో విడిపోతున్నారు. ఒకరి మతాన్ని ఒకరు దూషించుకోవడం, ఒక కులం మరో కులాన్ని తక్కువ చేసి చూడటం, రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య చిచ్చు పెట్టడం సర్వసాధారణమైపోయింది.బ్రిటిష్ వారు "విభజించు - పాలించు" అనే సూత్రాన్ని వాడారు వెళ్లిపోయారు కానీ ఆ సూత్రాన్ని మనం ఇంకా వదల్లేదేమో అనిపిస్తోంది. ఇప్పుడు మనల్ని విభజిస్తున్నది బయటి శత్రువు కాదు, మనలోనే ఉన్న ద్వేషం.

### అసలైన స్వాతంత్ర్యం ఎప్పుడు వస్తుంది?

నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ వారి నుండి విముక్తి కాదు...కులం చూసి మనిషిని గౌరవించడం మానేసిన రోజు,మతం పేరుతో రక్తం చిందించడం ఆగిపోయిన రోజు, పక్కవాడి నమ్మకాన్ని గౌరవించగలిగిన రోజు, నేను హిందువును, ముస్లింను, క్రైస్తవుడిని కంటే ముందు నేను భారతీయుడిని అని గర్వంగా చెప్పుకోగలిగిన రోజు. స్వాతంత్ర్యం వచ్చింది కానీ దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే. మనం బ్రిటిష్ వారితో పోరాడి గెలిచాం. ఇప్పుడు మనలోని కుల, మత, ప్రాంతీయ ద్వేషాలతో పోరాడి గెలవాలి. అప్పుడే నిజమైన స్వతంత్ర భారతం సాకారమవుతుంది. లేకపోతే మనం స్వతంత్ర దేశంలో నివసిస్తున్న రాజకీయ బానిసలమే అవుతాం

# అక్రమ నిర్మాణాలకు అడ్డేదీ..?

- జీవో 111 పరిధిలో యథేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలు
- నోటీసులు లేవు.. తనిఖీలు లేవు.. చర్యలూ కనిపించవు
- నిర్మాణంలోనే హాస్టళ్లకు అద్దె ప్రకటనలు.. భద్రతపై ప్రశ్నలు
- డ్రైనేజీ, ఫైర్ సేఫ్టీపై స్పష్టతేదీ.. రంగులు వేస్తే అక్రమం సక్రమమవుతుందా?

**ప్రజావాయిస్/చేవెళ్ల/మొయినాబాద్:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. చిల్కూరు రెవెన్యూ ప్రాంతంలో జేబీఐఈటీ ఎదురుగా జీవో 111 పరిధిలో బహుళ అంతస్తుల భవనాలు యథేచ్ఛగా వెలుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేడ మీద మేడలు కడుతున్నా.. అడ్డుకోవాల్సిన అధికారుల జాడ కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా ప్లాన్ అప్రూవల్స్ తీసుకున్నారా నిబంధనలు పాటిస్తున్నారా అన్నది తేల్చాల్సి ఉండగా.. కనీసం నోటీసులు, తనిఖీలు కూడా కనిపించకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఏఎస్ రెడ్డి సూపర్ డీలక్స్ బాయ్స్ హాస్టల్ నిర్మాణం శరవేగంగా సాగుతున్నా వందలాది మంది విద్యార్థుల భద్రత, డ్రైనేజీ, ఫైర్ సేఫ్టీపై స్పష్టత లేదన్న విమర్శలు ఉన్నాయి.నిర్మాణ దశలోనే అద్దె ప్రకటనలు వెలువడుతున్నా అధికారులు స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అక్రమ నిర్మాణాలకు సంబంధించి ముడుపుల ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు కొరడా ఝుళిపిస్తారా లేక అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా గ్రీన్‌సిగ్నల్ ఇస్తారా అన్నది వేచి చూడాలి.



# కంది సాగులో అదనపు దిగుబడులకు 'కొనల కత్తిరింపు' తప్పనిసరి!

**కంది పంటలో ఉత్పాదకత పెంపుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ విస్తీర్ణధికారి సంతోష్**

**శాఖీయ ఎదుగుదలకు చెక్... కంది పంట లో శాఖల పెరుగుదలే లక్ష్యంగా అవగాహన!**

**కందిలో 30% అదనపు దిగుబడికి కొనలు తృంచే ఫార్ములా**

ప్రజా వాయిస్ నారాయణఖేడ్

కంగ్టి మండల పరిధిలో గల సుక్కల్తీర్థం గ్రామ శివారులో ఈ రోజు కంది పంటలో అధిక దిగుబడి సాధించాలంటే సరైన సమయంలో 'కొనల కత్తిరింపు' ( చిగుళ్లు గిల్లడం) అత్యంత కీలకమని రైతులకు వ్యవసాయ విస్తీర్ణధికారి సంతోష్ అవగాహన కల్పించారు. రైతులకు కంది పంట యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంది పంట సాధారణంగా పైకి నిలువుగా పెరుగుతుందని, కొనలు కత్తిరించడం వల్ల మొక్క పైకి పెరగడం ఆగి పక్క కొమ్మలు (శాఖలు) అధికంగా వస్తాయని వివరించారు.

**కొనల కత్తిరింపు వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు:**

అధిక కొమ్మల ఉత్పత్తి: ప్రధాన కాండం కొనలను తుంచడం వల్ల పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి, మొక్క గుబురుగా తయారవుతుంది.ఎక్కువ పూత మరియు కాయలు: కొమ్మల సంఖ్య పెరగడం వల్ల పూత, కాయల సంఖ్య పెరిగి దిగుబడి గణనీయంగా పెరుగుతుంది.పంట లొంగకుండా ఉండటం: మొక్క నిలువుగా అతిగా పెరగకుండా బలంగా తయారవ్వడం వల్ల గాలికి పడిపోకుండా ఉంటుంది.ఎప్పుడు, ఎలా కత్తిరించాలి? మొదటి విడత: విత్తిన 30 నుండి 45 రోజుల వ్యవధిలో (మొక్క 15-20 సెం.మీ ఎత్తు పెరిగినప్పుడు) కాండం పైన ఉన్న 2-3 సెం.మీ చిగుళ్లను కత్తిరించాలి లేదా తుంచాలి.రెండో విడత: విత్తిన 60 నుండి 70 రోజుల వ్యవధిలో అవసరాన్ని బట్టి మరోసారి కొమ్మల కొనలను గిల్లాలి.జాగ్రత్తలు: పూత దశ ప్రారంభమైన తర్వాత కొనలను కత్తిరించకూడదని, కేవలం శాఖీయ ఎదుగుదల



దశలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రైతులకు సూచించారు.తక్కువ ఖర్చుతో లేదా రూపాయి ఖర్చు లేకుండా కేవలం కొనలు తెంచడం అనే చిన్న యాజమాన్య పద్ధతి ద్వారా కందిలో 20% నుండి 30% వరకు అదనపు దిగుబడి పొందవచ్చని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# నల్లవాగు నీటిని వెంటనే పంటలకు విడుదల చేయాలి

**కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి**

**సబ్ కలెక్టర్ ఉమా హారతి గారి కి వినతిపత్రం**

**మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**

ప్రజా వాయిస్ నారాయణఖేడ్

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నల్లవాగు ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతుల పంటలకు నీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే ప్రాజెక్టు నీటిని పంటలకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.గత వారం రోజులుగా వర్షాలు లేకపోవడంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నల్లవాగు ప్రాజెక్టు కింది ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలు నీటి కోసం ఎదురు చూస్తున్నాయని, ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీలకు భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలు ఎండిపోతాయేమోనన్న ఆందోళనలో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు."ప్రాజెక్టులో నీరు ఉండి కూడా రైతుల పంటలకు నీటిని విడుదల చేయకపోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం. రైతులు కష్టపడి పంటలు సాగు చేసుకున్నారు. ఇప్పుడు పంట ఎదిగే సమయంలో నీరు అందకుండా చేస్తే రైతుల పరిస్థితి ఏమిటి? రైతుల కన్నీళ్లతో పాలన సాగించకండి. నల్లవాగు ప్రాజెక్టు నీటిని తక్షణమే పంటలకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి" అని భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా కేవలం ప్రచార కార్యక్రమాలు, ఆర్భాటాలకు పరిమితమవుతోందని ఆయన విమర్శించారు. "రైతుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వానికి మొదటి బాధ్యత. నీరు ఉన్నా విడుదల చేయకుండా పంటలు ఎండిపోయే పరిస్థితి తీసుకురావడం ఏ విధమైన రైతు సంక్షేమం?" అని ప్రశ్నించారు.



**కళ్యాణ లక్ష్మి పథకంపై కూడా మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం**

ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విమర్శించారు.కళ్యాణ లక్ష్మి పథకం విషయంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఆ పథకాన్ని బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు."పేదింటి ఆడబిడ్డ పెళ్లి అనేది ఒక కుటుంబానికి ఎంతో ముఖ్యమైన విషయం. అలాంటి కుటుంబాలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం పథకాలను కొనసాగించకుండా, హామీలను పక్కన పెట్టడం బాధాకరం. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎలాంటి షరతులు, కోతలు లేకుండా యథావిధిగా కొనసాగించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాలని, ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు కాకుండా సమస్యలకు పరిష్కారాలు చూపాలని భూపాల్ రెడ్డి అన్నారు.

**ఎమ్మెల్యే ప్రజల సమస్యలపై సమాధానం చెప్పాలి**

స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు."నారాయణఖేడ్ రైతులకు నీళ్లు కావాలి. పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు



తీసుకోవాలి. నియోజకవర్గ ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే వాటిపై దృష్టి పెట్టాలి. పదవిలో ఉండటం మాత్రమే కాదు.. ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది" అని అన్నారు.రైతుల పంటలు ఎండిపోకుండా నల్లవాగు ప్రాజెక్టు నీటిని తక్షణమే విడుదల చేయాలని, కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత బలంగా పోరాడుతామని, రైతులు మరియు పేద ప్రజలకు భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

రైతుల పంటలు కాపాడాలి - నల్లవాగు నీటిని వెంటనే విడుదల చేయాలి!

కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి!..ఎన్నికల హామీలను అమలు చేయాలి!

..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు ప్రజలు తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరోగ్యంపై ఆరా..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుకర్ రెడ్డి.**

ప్రజా వాయిస్ బయ్యారం..

గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్ల ను వారి సొంత గ్రామము మొట్ల తిమ్మ పురం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్యం పై ఆరా తీశారు. ప్రస్తుతం అందుతున్న వైద్యం గురించి అలాగే త్వరత గతిన కోల్కొని మళ్లీ ప్రజాశక్తత్వంలో వారి సేవలు వినియోగించాలని వ్యక్తపరిచారు. ఈ పర్యటనలో వారి వెంట రామచంద్ర పురం మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంగిలాల్ ఉపసర్పంచు తోటి కృష్ణ తమ్మీ చెట్టి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.



వివో బిల్డింగ్ సమస్య పరిష్కారం చూపిన మధుకర్ రెడ్డి..లక్ష్మీనరసింహపురంలో గత కొంతకాలంగా వివో బిల్డింగ్స్ స్థలం కొన్ని సమస్యలు వలయంలో చిక్కుకొని సతమతమవుతున్న నేపథ్యంలో ఆ సమస్యకు సరైన పరిష్కారం చూపిస్తూ తుది నిర్ణయం వ్యక్తపరిచారు. అనంతరం స్థానిక ఉప్పలపాడు సర్పంచ్ వెంకన్న ఉప సర్పంచు కోడి మమత వీరన్న పీఏసీఎస్ డైరెక్టర్ కేటమల్లు తో కలిసి భూమీ ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఇమామ్ గారు గ్రామ దీపిక మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# కేటాయించిన ఇళ్లలో వెంటనే నివసించాలి

**:కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**

నిరుపేద కుటుంబాలకు సొంత ఇళ్లు ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వెంటనే నివసించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు.సోమవారం శాయంపేటలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బ్లాక్‌లను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా బ్లాక్‌లను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇప్పటివరకు ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే తమకు కేటాయించిన ఇళ్లలో నివసించాలని కోరారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్లు మంజూరై, కేటాయింపు పూర్తయిన వారు వెంటనే తమ ఇళ్లలోకి వెళ్లి నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.మొత్తం 19 బ్లాక్‌లకు గాను ప్రస్తుతం 6 బ్లాక్‌లకు విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. మిగతా బ్లాక్‌లకు కూడా వారం రోజుల్లోగా విద్యుత్ సౌకర్యం కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ సిద్దార్థ్ నాయక్, ఆర్‌అండ్‌బీ ఈఈ, హౌసింగ్ ఏఈ, డీఈలు పాల్గొన్నారు.



# బీజేపీ నూతన జిల్లా కమిటీ నియమితులకు సన్మానం

**సన్మానించి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి..**



**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణానికి నాగుల పంచమి రోజున ఆలయాల దర్శనం కోసం సోమవారం విచ్చేసిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఇటీవల నియమితులైన సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా నాయకులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత స్వామి, జిల్లా కార్యదర్శులు మంజుల కౌలాస్, శోభారాణి, జిల్లా అధికార ప్రతినిధి ఉమారాణి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి హెచ్. రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి మారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు శివరాజ్లను సన్మానించడం జరిగింది.అనంతరం జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన పదాధికారులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారు సూచించారు.అదేవిధంగా మహిళలు, ఓబీసీల సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్, టౌన్-2 అధ్యక్షులు రమేష్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ కౌలాస్, అక్షయ్ దేశ్‌పాండే, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో విద్యుత్ సమస్యపై వినతి

**షాబాద్ గోల్డ్ ఫేస్ కాలనీ విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**



**ప్రజా వాయిస్/షాబాద్:**

షాబాద్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గోల్డ్ ఫేస్ కాలనీ నివాసితులు తమ కాలనీలో నెలకొన్న తీవ్ర విద్యుత్ సమస్యలపై అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు, ఎంపీడీఓ అనురాధ తమ సమస్యలను పూసగుచ్చినట్లు వివరించారు కాలనీలో ప్రస్తుతం సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా మాత్రమే అందుబాటులో ఉండటంతో తీవ్రమైన లో-వోల్టేజ్ తరచూ పవర్ ఫ్లక్చుయేషన్స్ సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దీని కారణంగా ఇళ్లలోని టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు మరియు ఇతర విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయి భారీగా నష్టపోతున్నామని తెలిపారు అంతేకాకుండా, కాలనీ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ లైన్ మాత్రమే ఉండటం వలన వర్షాకాలంలో గంటల తరబడి విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు కాలనీ భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వెంటనే 3-ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరారు.ఈ వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు కమ్మరి శ్రీనివాస్, గంధం గౌరీశ్వర్, బందయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటు బాధితుడికి నిరంజన్‌రెడ్డి పరామర్శ

**అధైర్యపడొద్దు.. మెరుగైన వైద్యం అందేలా చూస్తాం**



**ప్రజా వాయిస్,శ్రీరంగాపూర్:**

మండలంలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన డాకేష్ నాయుడు ఇటీవల పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న బాధితుడిని ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అధైర్యపడొద్దని, ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా ధర్నా విజయవంతం చేయాలి

**- హలో మాల ఛలో దుబ్బాక**
**- రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్**





ప్రజా వాయిస్ దౌల్తాబాద్

మాలల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ 'హలో మాల ఛలో దుబ్బాక' మాలల మహా ధర్నా విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు పొలిట్ బ్యూరో ఛైర్మెన్ ర్యాకం శ్రీరాములు, మాల కో ఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు శంకర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్, రాయపోల్ మండల కేంద్రంలో హలో మాల ఛలో దుబ్బాక మహా ధర్నా కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మాలలకు కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించకుండా ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం జరుగుతోందని, దీనిని వెంటనే సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు."హలో మాల.. ఛలో దుబ్బాక" నినాదంతో నిర్వహించనున్న ఈ మాలల మహా ధర్నాకు దుబ్బాక నియోజకవర్గ మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాకలో తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద ఈ నెల 23 వ తేదీ ఆదివారం 10:00 గంటలకు మహా ధర్నా ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్ట రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్, నాయకులు కాల్వ లింగం, రాజేష్, సుధాకర్, స్వామి, లింగం, బాలకృష్ణ, భానుప్రసాద్, చాణక్య,అనసూయ, యశోద,బక్కులు, బావాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీని వెంటనే అమలు చేయాలి




ప్రజా వాయిస్ దౌల్తాబాద్

పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదని, వెంటనే పీఆర్సీని అమలు చేయాలని టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రాయపోల్ మండలంలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను, ఉపాధ్యాయుల వివిధ రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత మూడు నెలలుగా నూతన ఆరోగ్య పథకం కోసం ఉపాధ్యాయుల వేతనాల నుంచి 1.5 శాతం చొప్పున జమ చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయకపోవడం సరికాదన్నారు. వెంటనే ఆరోగ్య పథకం మార్గదర్శకాలను విడుదల చేసి, జాప్యం లేకుండా ఉపాధ్యాయులకు వైద్య సేవలు అందించాలని కోరారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టే జీవో 25 ను సవరించి, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలను చెల్లించి, వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకయ్య, నాయకులు రాములు గౌడ్, నర్సింలు గౌడ్, కరుణాకర్, మెట్టురామ్, వరప్రసాద్, హరీష్, నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డి యూవతి పీజీ ఎంట్రెన్స్ పరీక్షలో స్టేట్ లెవెల్ 5 ర్యాంక్

**ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ లో సత్తా చాటిన జ్యోతి.**
**పేదరికం చదువుకు అడ్డు కాదు అని నిరూపించిన మిరుదొడ్డి యువతి**




8/5/26, 4:20 PM about:blank

TG CPGET – 2026
కాకతీయ విశ్వవిద్యాలయం
KAKATIYA UNIVERSITY
Warangal - 506009, Telangana, India

RANK CARD

| | | |
|---|---|---|
| TG CPGET - 2026 Hall Ticket No. | : | 63086820059 |
| Candidate's Name | : | KONDA JYOTHI |
| Father's Name | : | KONDA SRINIVAS |
| Test Name | : | M.Sc. Computer Science |
| Persons with Benchmark Disability (PH) | : | NO |
| Community | | BC_B |
| Date of Birth | | 12/01/2005 |
| Marks Obtained | : | 65 |
| Result | : | QUALIFIED |
| Rank in Figure | : | 5 |
| Rank in Words | : | Five |

Convener

K. Jyothi

INSTRUCTIONS TO THE CANDIDATE

ప్రజా వాయిస్ మిరుదొడ్డి.

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కొండ జ్యోతి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్ లో మిరుదొడ్డి గ్రామానికి చెందిన కొండ జ్యోతి ఎంఎస్సీ కంప్యూటర్ సైన్సులో 5వ ర్యాంక్ సాధించి గ్రామానికి మండలానికి గర్వకారణంగా నిలిచింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన జ్యోతి చదువుకు పేదరికం అడ్డు కాదు అని పీజీ ప్రవేశ పరీక్షలో సత్తా చాటి తల్లిదండ్రులకు అధ్యాపకులకు కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామంలో మేధావి సంఘ నాయకులు గ్రామ పెద్దలు జ్యోతిని అభినందించారు .

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలి

**- రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో ధర్నా**
**- రామగుండం ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పణ**
**- కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

ప్రజా వాయిస్ రామగుండం

రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలను వంచిస్తూ మోసం చేస్తోందని మండిపడ్డారు. ?బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గురువారం రామగుండం నియోజకవర్గంలో కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై భారీ రాస్తారోకో, నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నేతలు కౌశిక్ హరి, వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి లక్షలాది కుటుంబాలకు ఆసరాగా నిలిచారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుభీమాతో పాటు అనేక సంక్షేమ పథకాలకు నిధులు కోత విధిస్తూ, ఇప్పుడు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కూడా పూర్తిగా రద్దు చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించకపోతే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఈ ఆందోళన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, వ్యాళ్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్లు తోకల రమేష్, మహేష్, కర్క పద్మజ, నిమ్మరాజల రవి, మాజీ జెడ్పీటీసీ అముల నారాయణ, నాయకులు నారాయణదాసు మారుతి, మండల కిషన్ రెడ్డి, మెతుకు దేవరాజ్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శ్రీకాంత్, తస్లీమా బాను,




అయిత శివ కుమార్, వకుల, సత్యవతి, సాజిదా, కళావతి, కిరణ్ జి, రామరాజులతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ధర్నా ప్రాంగణాన్ని హోరెత్తించారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మునిసిపల్ కమిషనర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్.**
**డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని డిమాండ్**

ప్రజా వాయిస్ క్యాతన పల్లి/ రామకృష్ణాపూర్

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ–రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సందర్శించిన ఆయన, అక్కడి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, చెట్ల పొదల తొలగింపు, ప్రహరీ గోడ నిర్మాణం తదితర సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆయా సమస్యలను మునిసిపల్ కమిషనర్ మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.2019లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రారంభమై, సుమారు రూ.15 కోట్ల వ్యయంతో 2022లో నిర్మాణం పూర్తయినప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులో జాప్యం జరిగిందన్నారు. దీంతో కొంతకాలం ఇళ్లు ఖాళీగా ఉండటంతో కిటికీలు, తలుపులు, వాటర్ ట్యాంకులు, స్ట్రీట్ లైట్లు తదితర సదుపాయాలు దెబ్బతిన్నాయని, ఆ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తెలిపారు.2023లో గౌరవ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మరమ్మతులు చేపట్టి అర్హులకు అందించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున వినతిపత్రం అందజేశామని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రూ.27 లక్షల నిధులు మంజూరు చేయించి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం 2025లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారని పేర్కొన్నారు.ప్రస్తుతం లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి కూడా తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తామని శ్రీనివాస్ తెలిపారు. క్యాతనపల్లి మునిసిపాలిటీలో పాలకవర్గం ఏదైనా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, పల్లె శ్రీదేవి, మాజీ జెడ్పీటీసీ యాకూబ్ అలీ, మాజీ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్



రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సృజన, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి రాజేష్, నాయకులు కొక్కుల సతీష్, కట్ల రమేష్, నక్క శ్రీనివాస్, మస్కం సంపత్, నాగుల రాజ్ కుమార్, జోగుల వెంకటేశ్వర్లు, నేరెళ్ల చంద్రయ్య, రాంసాయి, శంకర్, రాజు, మహిళా నాయకులు రాజేశ్వరి, దీప, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ విఫలం

**- పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
**- బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ డిమాండ్**

ప్రజావాయిస్/కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. కేటీఆర్ పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కోర్టు స్టే నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే కౌంటర్ దాఖలు చేసి పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

కొత్త పింఛన్ల కోసం పలుమార్లు దరఖాస్తులు తీసుకున్నా పింఛన్లు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ కిట్, ఆడపిల్ల పుట్టిన కుటుంబాలకు ఆర్థిక సాయం వంటి పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందన్నారు.రైతులు, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని




వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్, తాగునీరు అందించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని వీడాలని కేపీ వివేకానంద్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# రైతులకు సాగునీరు అందించాలి

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**ఇక్కడ ఉన్న మంత్రికి రైతులకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యారు**
**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

ప్రజా వాయిస్.. వనపర్తి

కొల్లాపూర్ నియోజక వర్గం లోని దవాజిపల్లి, బండపల్లి, కేతపల్లి, కల్వరాల గ్రామాలలో కే ఎల్ ఐ, భీమ కాలువలను పరిశీలించి రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం వర్ష వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులకు ఒక్క పంటకు కూడా సాగునీరు అందించడం లేదు అంటే ఈ ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలి అన్న సోగి కూడా లేదు అని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. శ్రీశైలంలో నిండుగా నీరు ఉన్న తెలంగాణ ప్రాంతానికి నీటిని తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు నీటిని తరలిస్తుంటే ఈ ప్రభుత్వం మరియు స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు



చోద్యం చూస్తున్నారని ఆయన విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తున్నారా? లేక తెలంగాణ రైతాంగం కోసం పనిచేస్తున్నారా అని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో ఎలినోనా ప్రభావం తెలిసి కూడా పైనుంచి వచ్చిన నీరును కిందికి వదిలేసారు చెరువులు కుంటలు రిజర్వాయర్లు నింపి ఉంటే రైతుల కష్టాలు తగ్గేటివి అని మాజీ ఎమ్మెల్యే అన్నారు.రైతుల పంటలకు అవసరమైన సాగునీటిని వెంటనే విడుదల చేసి కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాలమూరు రైతుల కోసం వస్తున్నారని ప్రకటించిన తరువాతే ఆయా కలవల ద్వారా సాగునీటిని విడుదల చేశారని ఆయన అన్నారు. పాలమూరు బిడ్డను అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి రావుకు పాలమూరు రైతుల కష్టాలు కనిపించడం లేదా అని ఆయన ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాగునీటి కోసం రైతుల ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని, పాలమూరు రైతులను ఆగం పట్టిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రి జూపల్లి కృష్ణారావు ఇకనైనా రైతుల సమస్యలను గుర్తించి కాలువలకు 27 డిస్ట్రిబ్యూటర్ తో పాటు అన్ని కాలువలకు సక్రమంగా నీరును విడుదల చేసి రైతన్నని ఆదుకోవాలని లేదంటే కొల్లాపూర్ నియోజక వర్గంలో రైతులను సమీకరించి ప్రభుత్వం పైన పెద్ద పోరాటం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కమలేశ్వరరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, సర్పంచులు బాలరాజ్, పల్లా జయంతి నాయకులు వేణుమాధవ్ రెడ్డి రవీందర్ రెడ్డి దయాకర్ రెడ్డి జొల్లు నారాయణ, ముంత శివ ఉడుత మౌలాలి, సుదర్శన్ రెడ్డి, గణపతి ఉప సర్పంచులు గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వీపనగండ్ల మండల కేంద్ర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**గోవర్ధనగిరి నుండి బొల్లారం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులువెంటనే పూర్తి చేయాలి**

**సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్ దీన్నే రిజర్వాయర్ వరకు కాలువ పనులు పూర్తి చేయాలి**

**శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి పూర్తిస్థాయి పురోహితుడిని నియమించాలి**

**ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

ప్రజా వాయిస్.. వనపర్తి

వనపర్తి జిల్లావీపనగండ్ల మండలంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,,,



మండల ప్రజల సౌకర్యార్థం మున్సిఫ్ కోర్టు ఏర్పాటు, డిగ్రీ కళాశాల ఏర్పాటు, గోవర్ధనగిరి నుంచి బొల్లారం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, అవసరమైన సర్కిల్ స్థాయి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారుల నియామకం, వ్యవసాయ శాఖలో ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా అమ్మపల్లి నుంచి కేతేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, పంట రుణమాఫీ అందని అర్హులైన రైతులకు రుణమాఫీ అమలు, చేయాలని సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్‌దిన్నె వరకు కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వీపనగండ్లలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి పూర్తిస్థాయి పురోహితుడిని నియమించి, ఆలయ నిర్వహణను మరింత మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, వంగూరు నారాయణ రెడ్డి, జొల్లు నారాయణ, సంగనమోని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జల్సాల కోసం దొంగతనం..పోలీసుల వలలో నిందితుడు

**6 తులాల బంగారం, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

ప్రజావాయిస్/మోమిన్‌పేట్:

మేకవనంపల్లి గ్రామంలో అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి బంగారు నగలు, సెల్‌ఫోన్లు అపహరించిన ఘటనను మోమిన్‌పేట్ పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన లచ్చు నాయక్ తండాకు చెందిన విస్లావత్ కిరణ్ను పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.2.40 లక్షల విలువైన 6 తులాల బంగారం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 15వ తేదీ అర్ధరాత్రి మేకవనంపల్లి గ్రామంలో ప్రజలు నిద్రిస్తున్న సమయంలో కిరణ్ ఓ ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు నగలు, రెండు సెల్‌ఫోన్లను అపహరించాడు. జల్సాలకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మోమిన్‌పేట్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి సంబంధించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.
చోరీ సొత్తు మొత్తం విలువ సుమారు రూ.2.40 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**పోలీసుల దర్యాప్తుకు ప్రశంసలు**

కేసును సాంకేతిక ఆధారాలతో వేగంగా ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో చురుకుగా వ్యవహరించిన మోమిన్‌పేట్ ఎస్ఐ భరత్ భూషణ్‌తో పాటు పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి చోరీ సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకోవడం పట్ల స్థానికులు కూడా పోలీసుల పనితీరును ప్రశంసించారు. జల్సాల కోసం చోరీలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.



# ఎదలకు సంక్షేమ పథకాలను నిలిపివేయొద్దు

**కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలి: బీఆర్ఎస్**

**అర్హులైన ప్రతి కుటుంబంలో సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ఎస్ నాయకులు**

ప్రజా వాయిస్.. వనపర్తి

బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలకు మద్దతుగా వీపనగండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆర్ ఐ రాములకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,,, పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు పెద్ద ఆర్థిక భారంగా మారుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. పేదల ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు అమలు చేస్తున్న ఈ పథకాలను నిలిపివేయడం వల్ల పేద కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకాల భవిష్యత్తుపై నెలకొన్న న్యాయపరమైన పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం పేదలకు స్పష్టత



ఇవ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, సంగినేనిపల్లి బీఆర్ఎస్ సర్పంచ్ పళ్ళ జయంతి వేణు మాధవ రెడ్డి, జొల్లు నారాయణ, ముంత శివ, గడల లక్ష్మణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు ఎంత ఉన్న వెలకట్టలేని స్నేహం

**సాక్షాత్తు నరేష్ గౌడ్ జన్మదిన వేడుకల సెలబ్రేషన్స్ నిలువెత్తు సాక్ష్యం..**

**పుట్టినరోజున సెలబ్రేషన్ ఖర్చులు అంతా స్నేహితులే భరించిన వేళ..**

ప్రజా వాయిస్ జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆగస్టు 14 న ఓ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా పుట్టినరోజు సెలబ్రేషన్స్ నిర్వహించి, అందరూ స్నేహితులు కలిసి తల కొంది రూపాయలు వేసి లక్షల ఖర్చు డబ్బులతో తన స్నేహితుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. డబ్బు ఎంత ఉన్న స్నేహానికి వెలకట్టని



స్నేహంమే ఈ వేడుకలకు నిలువెత్తు సాక్ష్యం నేటి సమాజంలో స్నేహానికి కూడా ఇంత విలువ ఇస్తూ తన బర్డే సెలబ్రేషన్కు సంబంధించిన ఖర్చు మొత్తాన్ని తన స్నేహితులే భరించారని నరేష్ గౌడ్ అన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన నరేష్ కుమార్ గౌడ్ ప్రజల, యువకుల విద్యార్థుల ప్రేమాభిమానాలు ఆదరణ పొందుతూ నేడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతూ ముందుకు



సాగుతూ, నరేష్ గౌడ్ నాపై నా స్నేహితులు ఇంత ప్రేమాభిమానాలు చూపుతూ నన్ను ముందుకు సాగిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు శు భాభివందనాలు నరేష్ గౌడ్ తెలియజేశారు..

# అక్రమంగా తరలిస్తున్న 32 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత..

ప్రజా వాయిస్ దుబ్బాక

ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తున్న 32 క్వింటాల రేషన్ బియ్యాన్ని దుబ్బాక పట్టణ శివారులోని మల్లయ్యపల్లి వెళ్లే దారిలో పోలీసులు పట్టుకొని, సోమవారం కేసు నమోదు చేశారు. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన మల్లయ్యపల్లి కి వెళ్లే రహదారిలో వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద చీకోడు గ్రామానికి చెందిన ఎండి సాదిక్ మరియు మొహమ్మద్ మురద్ అనే వ్యక్తి బొలెరో వాహనంలో 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సోమవారం పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టుకున్న బియ్యం విలువ 60,000 వరకు ఉంటుందని ఎస్ఐ తెలిపారు..



# ఆటో కార్మికుల హక్కులపై నిర్లక్ష్యం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో నష్టపోతున్న కార్మికులు**

**- ఆటో కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సాయం ఏమైంది?**

**- ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్**

**- ఏఐటీయూసీలో 50 మంది ఆటో కార్మికుల చేరిక**



జూలూరుపాడు, ప్రజా వాయిస్:

ఆటో కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమ్మలయ్య విమర్శించారు. సోమవారం జూలూరుపాడు మండల కేంద్రంలో యూనియన్ మండల కార్యదర్శి చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించినా.. ఆ హామీ అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో స్టాండ్ల ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్లు, కార్పొరేషన్ల ద్వారా ఆటోల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐటీయూసీ విధానాలు, కార్యక్రమాలకు ఆకర్షితులైన సుమారు 50 మంది ఆటో కార్మికులు యూనియన్‌లో చేరారు. వారికి కంచర్ల జమ్మలయ్య కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్రకుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంచర్ల రాఘవేంద్రరావు, వలమల సామేలు, గార్లపాటి వీరభద్రం, యాసా రోశయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు గార్లపాటి శివకృష్ణ, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# జానపద గీతికలే.. జాతి జీవన ప్రతిబింబాలు

**పల్లె సంస్కృతి, సంప్రదాయాలను చాటే జానపద గేయాలు**

**కనుమరుగవుతున్న పాటలకు కళాకారుల ప్రాణం**

**జానపద కళల పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయం**

**ప్రముఖ జానపద గాయకులకు సాహితీ కళా వేదిక ఘన సన్మానం**





ప్రజా వాయిస్-వనపర్తి:

జానపద గీతాలు జాతి జీవనానికి ప్రతీకలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని తరతరాలకు అందించడంలో జానపద గేయాలకు విశిష్ట స్థానం ఉందన్నారు. సోమవారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ జానపద గాయకులు, రచయితలు మీసాల రాము, చీర్ల నాగేంద్రం, ఉండేకోటి కృష్ణయ్యలను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలుస శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. మీసాల రాము ఆధ్వర్యంలోని బృందం 'పాలమూరు పల్లె జానపదం జల్లుమంది' ఛానల్‌తో పాటు అక్షయ్ రికార్డింగ్, డబ్బింగ్ స్టూడియో ఏర్పాటు చేసి ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. కనుమరుగవుతున్న పల్లె పాటలను గ్రామీణ కళాకారులతో ఆలపింపజేసి నేటితరానికి పరిచయం చేయడం అభినందనీయమన్నారు. జానపద గీతాలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా పల్లె ప్రజల జీవనశైలి, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సజీవ సాహిత్య రూపాలని పేర్కొన్నారు. జానపద కళలను కాపాడేందుకు కళాకారులు చేస్తున్న కృషికి సమాజం అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు జనజ్వాల, బైరోజు చంద్రశేఖర్, ఎం.ఎ. సత్తార్, బండారు శ్రీనివాస్, నందిమల్ల రాములు, డా. బి. శ్యాం సుందర్, గంధం రాజు, సుధాకర్, శివప్రసాద్, బొజ్జిబాబు, నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

ప్రజావాయిస్/వికారాబాద్:



ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అ ది, కా ం ు ల న ు ఆదేశించారు. సోమవారం ప్రజావాణి లో బాగంగా ప్రజలనుండి సమస్యలు, ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదులపై చట్టపరంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా, వాటిపై త్వరితగతిన విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగించే విధంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను గౌరవంగా విని, చట్టపరమైన పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు.

# బూత్ బాధ్యతల్లో భేష్.. బీఎల్‌ఏలకు సన్మానం

- ఎస్ఐఆర్-2026లో సేవలందించిన బీఎల్ఏలు, సీనియర్ నేతలు, డివిజన్ అధ్యక్షులకు ఘన సత్కారం
- అర్హులైన కొత్త ఓటర్ల నమోదుతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోలన్ హనుమంత్‌రెడ్డి, శ్రీశైలం గౌడ్ పిలుపు



**ప్రజా వాయిస్,కుత్బుల్లాపూర్:**
జీడిమెట్లలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో బూత్ స్థాయిలో అంకితభావంతో పనిచేసిన బీఎల్‌ఏలు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హనుమంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పాల్గొని వారిని అభినందించారు.బూత్ స్థాయిలో కృషి అభినందనీయం ఓటర్ల వివరాల పరిశీలన, అర్హులైన ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాల్లో బీఎల్‌ఏలు, నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించారని నాయకులు కొనియాడారు.కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి రానున్న రోజుల్లోనూ ఇదే నిబద్ధతతో పనిచేసి అర్హులైన కొత్త ఓటర్ల నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతానికి సమన్వయంబూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# ఇంటి ముంగిటే కూరగాయల సాగు

మహిళా సంఘాలకు ఆధునిక సాగుపై అవగాహన
కిచెన్ గార్డెన్‌తో ఆరోగ్యకరమైన కూరగాయలు
తక్కువ స్థలంలో అధిక దిగుబడికి మెలకువలు
సాగులో సాంకేతికత వినియోగంపై అధికారుల సూచనలు



**మేడ్చల్/శామీర్‌పేట్/ప్రజావాయిస్:**
మహిళా సంఘాల సభ్యులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఇంటి వద్దే కూరగాయల సాగును ప్రోత్సహించాలని అధికారులు సూచించారు. శామీర్‌పేట్ మహిళా శక్తి భవన్‌లో సోమవారం ఏటీఎంఏ ఆధ్వర్యంలో కూరగాయల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకుని అవసరమైన కూరగాయలను సాగు చేసుకోవడం ద్వారా కుటుంబ అవసరాలు తీర్చుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన కూరగాయలు పొందవచ్చన్నారు. తక్కువ స్థలంలో అధిక దిగుబడి సాధించే విధానాలు, సాగులో పాటించాల్సిన మెలకువలను మహిళలకు వివరించారు.మహిళలు వ్యవసాయ రంగంలో మరింత చురుకుగా భాగస్వాములు కావాలని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కూరగాయల సాగును విస్తరించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, పలువురు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ వేడుకలు

**బంజారా సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు**



ప్రజా వాయిస్ :- తిరుమలగిరి మండల కేంద్రంలోని సుంకి శాల తండాలో బంజారా సాంప్రదాయ తీజ్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు తీజ్ పండగ సందర్భంగా తండా అంతా పండుగ శోభను సంతరించుకుంది మహిళలు యువతలు సాంప్రదాయ బంజారా వస్త్రధారణల తో ముస్తాబై తీజు బుట్టలతో వేడుకల్లో పాల్గొన్నారు తీజు బుట్టలను పూజించి మహిళలు సాంప్రదాయ పాటలను పాడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు డప్పుల మోతతో బంజారా పాటలతో తండాలో ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జటావత్ లాలునాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా నిలుస్తుందని తెలిపారు తెలిపారు అదేవిధంగా రైతుల పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, శౌరి నాయక్, శంకర్ నాయక్ రామకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మిపై కొరడా!



- కేసీఆర్ పథకాన్ని కొనసాగించాల్సిందే
- సైదాపూర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణుల ధర్నా..
- ప్రభుత్వంపై నిప్పులు

ప్రజా వాయిస్ సైదాపూర్ :-
పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి పథకాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ కొనసాగించాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పథకంపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం సైదాపూర్ కొత్త బస్టాండ్ వద్ద హుజూరాబాద్--హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిల్లా వెంకట్రెడ్డి, సోమారపు రాజయ్య మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పేదల కోసం తెచ్చిన పథకాలకు తూట్లు పొడుస్తారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లి అంటే ఆర్థిక భారం. అలాంటి కుటుంబాలకు కల్యాణలక్ష్మి ఒక భరోసాగా నిలిచిందని పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన ఈ పథకం పేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో అమలులోకి వచ్చిందన్నారు.

**- పేదల పథకాలను నీరుగార్చే కుట్రా?**
కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. కేసీఆర్ ముద్ర ఉన్న పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలి తప్ప పేదల ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరించవద్దని డిమాండ్ చేశారు.ఇటీవల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల జీవోల చట్టబద్ధతపై హైకోర్టులో విచారణ జరగడంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**- గ్రామాల్లో ఉద్యమం ఉధృతం..**
కల్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించే వరకు గ్రామాల వారీగా నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు.ధర్నాలో వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్ల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి చెలిమెల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు తొంట రజనీకాంత్, మాచమల్ల శ్రీకాంత్, మొలగూరి చిరంజీవి, మెడవేని గోపాల్, రవీందర్‌రావు, ఉప సర్పంచులు వినయ్, రవి, రాజు, మహిళా విభాగం నాయకురాలు దేవేంద్రతో పాటు నాయకులు యు.గేందర్‌రెడ్డి, ఓదెలు, రవీందర్, తిరుపతి, ఐలయ్య, వేణుగోపాల్, మహిపాల్‌సింగ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై సీపీఎం గళం




- త్రాగునీరు, కరెంటు, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి
- చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలి
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయాలి
- బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తక్షణమే రవాణా కల్పించాలి
-ప్రజా వాణిలో సీపీఎం నాయకులు సూర్యవంశం రాము అధికారులకు వినతి

ప్రజా వాయిస్, వనపర్తి:
పానుగల్ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ప్రభుత్వం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు సూర్యవంశం రాము, కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.పానుగల్ మండలంలోని పలు గ్రామాలకు ఇప్పటికీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆయా గ్రామాలకు వెంటనే బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడంతోపాటు ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. రైతులకు సాగునీటిని చివరి ఆయకట్టు వరకు విడుదల చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను అధికారులు తనిఖీ చేసి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ వర్తింపజేయాలని సీపీఎం నాయకులు కోరారు.

# విద్యార్థుల ఎదుగుదలకు భావోద్వేగ మేధస్సు

- విశ్వ విశ్వాని ఇన్‌స్టిట్యూట్‌లో 21వ పీజీడీఎం బ్యాచ్ ప్రారంభం
- స్వీయ మూల్యాంకనం, వ్యవస్థాపక దృక్పథం కీలకం

**మేడ్చల్/శామీర్ పేట్ / ప్రజా వాయిస్:**
విశ్వ విశ్వాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ (వీవీఐఎస్ఎం) 21వ పీజీడీఎం బ్యాచ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించింది. క్యాంపస్‌లోని సీకే ప్రహ్లాద్ హాల్‌లో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా విశ్వ విశ్వాని విద్యాసంస్థల అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన జీఎస్ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... విద్యార్థుల సమగ్ర ఎదుగుదలకు భావోద్వేగ మేధస్సు, స్వీయ మూల్యాంకనం, వ్యవస్థాపక దృక్పథం ఎంతో కీలకమని అన్నారు. వ్యక్తిత్వ వికాసంతోనే సమగ్ర విజయం వీవీఐఎస్ఎం డీన్, డైరెక్టర్ డాక్టర్ వీ. జయశ్రీ వి. మాట్లాడుతూ..... విద్యాపరమైన విజయాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, పరివర్తన కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుని, సాధారణ ప్రమాణాలకు మించి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. అవకాశాలకు వీవీఐఎస్ఎం వేదిక ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డయాకేర్ సొల్యూషన్స్ హెల్త్‌కేర్ సహ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ..... తాను 17 ఏళ్ల క్రితం ఇదే వీవీఐఎస్ఎం నుంచి పీజీడీఎం పూర్తి చేసిన పూర్వ విద్యార్థినని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మైండ్స్‌స్పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకురాలు లక్ష్మీ నాయర్ మాట్లాడుతూ.... యాక్సెంచర్, ఐబీఎం వంటి ప్రముఖ సంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా గ్లోబల్ కన్సల్టింగ్




అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు.వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితంలో విజయవంతంగా ముందుకు సాగేందుకు అవసరమైన లక్షణాలపై విద్యార్థులకు ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణానికి శ్రీకారం

**8 వ వార్డు రాంనగర్ కాలనీలో మురికి కాలువల నిర్మాణ పనులు..**

**ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా మున్సిపల్ చైర్మన్..**

ప్రజా వాయిస్ జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 8వ వార్డు రామ్ నగర్ లో ప్రజలకు ఎంతో కాలంగా అవసరమైన మురికి కాలువ నిర్మాణ పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి, కాంక్రీట్ సిమెంట్ పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు.రాంనగర్ లో మురుగు నీటిపారుదల సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కొత్తగా మురికి కాలువ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చైర్మన్ తెలిపారు. కాలువ నిర్మాణం పూర్తయిన అనంతరం మురుగు నీరు నిలిచిపోకుండా సాఫీగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తగ్గే అవకాశం ఉంది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను గుర్తించి వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. రామ్ నగర్ లో చేపడుతున్న మురికి కాలువ నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగితిన పూర్తిచేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం



చేస్తున్నట్లు పేర్కొన్నారు.రామ్ నగర్ లో మురికి కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తమ సమస్యను గుర్తించి నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ కు వార్డు కౌన్సిలర్ సోనియామ్మ యిర్మీయా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.ప్రభాకర్ వార్డు కౌన్సిలర్ సోనియమ్మ యిర్మియా, మున్సిపల్ ఏఈ వెంకటేష్, పార్టీ సినియర్ నాయకులు మొయొద్దీన్ గౌరీ మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# బొమ్మలరామారం మండలంలో ప్రజావాణి కార్యక్రమం

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి.**

**10 దరఖాస్తులు.. స్వీకరించిన అధికారులు**

**14 శాఖల అధికారుల సమక్షంలో ప్రజావాణి**

**ప్రజా వాయిస్ / బొమ్మలరామారం :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన కార్యక్రమానికి ప్రజావాణి నోడల్ ఆఫీసర్, ఎంపీడీఓ డి. శ్యామల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా మొత్తం




10 దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 5, తహసీల్దార్ శాఖకు 4, అసిస్టెంట్ ఇంజనీర్ శాఖకు 1 దరఖాస్తు అందాయి. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలోనే ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ తహశీల్దారు ఎస్. సునీల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎన్. దుర్గేశ్వరి, సహాయ ఇంజనీర్ ఎస్. అశోక్, సహాయ ఇంజనీర్ (హౌసింగ్) పి. రోహిత్, సహాయ ఇంజనీర్ (౮+ట్రాణజా) ఎస్. సాయిదీప్, సహాయ ఇంజనీర్ (ఇరిగేషన్) సాయి రాశీ, మండల విద్యాశాఖ అధికారి డి. రోజా రాణి, వైద్యాధికారి సుమలత, మండల పంచాయతీ అధికారి టి. శశికళ, పశువైద్య సహాయ శస్త్రచికిత్సాధికారి ఎన్. సునీత, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు కె. లలిత, అటవీ బీట్ అధికారి మోహన్ బాబు, అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి ఎస్. శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ప్రజా వాయిస్,హుజూర్ నగర్, ఆగష్టు 17**

హుజూర్ నగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ ఎస్ఐ చలిగంటి నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, షీ టీమ్స్ అంశాలపై పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చలిగంటి నరేష్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ, రోడ్డు భద్రత, షీ టీమ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఎటిఎం కార్డ్ నంబర్లు, పిన్ , ఓటీపీ లను ఎవరికీ చెప్పవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే బ్లూ లింక్ లను క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని, వేధింపులకు గురైతే 112 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మహబూబ్ జాని, పోలీస్ కానిస్టేబుల్స్ జానిమియా, మహేష్, మహిళా కానిస్టేబుల్ అనూష, హోంగార్డ్ కాశయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, సత్యం, చారి, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల సంఘానికి సీపీ అభినందనలు

**సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: సీపీ ఎన్. శ్వేత**

**ప్రజా వాయిస్,హన్మకొండ:**


వరంగల్ కమిషనరేట్‌లో నూతనంగా ఎన్నికైన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతను మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీ కార్యాలయంలో ఆమెకు మొక్కలను అందజేశారు. ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు నూతన కార్యవర్గ సభ్యులను సీపీకి పరిచయం చేశారు. అనంతరం సీపీ ఎన్. శ్వేత నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి సంఘం చొరవ



చూపాలని, సిబ్బందికి అండగా నిలుస్తూ స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కె. కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బి. సతీష్, బి. శరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇ. వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శిగా టి. నరేష్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్. ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా బి. నరేష్ ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా ఎం. తులసి, సి. హెచ్. మహేందర్‌యాదవ్, ఏ. రమేష్, ఎన్. ప్రవీణ్, ఎం.డి. తాజుద్దీన్, పి. సర్వేశ్ ఉన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, సదయ్యతో పాటు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు కొనసాగించాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య.**



ప్రజావాయిస్ మాడ్గులపల్లి, కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలనునిరంతరంగాకొన సాగించి,అర్హులైనలబ్ధిదారులకుఆర్థికసహాయంఅందించాలని కోరుతూసోమవారం భారతరాష్ట్రసమితిమండల కమిటీఆధ్వర్యంలోమాడ్గుల పల్లి మండల తహశీల్దార్ సరోజ పావనికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య,నిమ్మల నవీన్ రెడ్డి మాట్లాడుతూమండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడ బిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథ కాలు ఎంతో భరోసాగా నిలుస్తున్నాయన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా అందుతున్న సహాయం వివాహ సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని,ఈ పథకాలను రద్దు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ప్రజల్లో ఆందోళన నెలకొందన్నారు. పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకుండా నిరంతరంగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికేదరఖాస్తుచేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని త్వరితగతిన మంజూరు చేసినిధులు విడుదల చేసి ఈ సమస్య ను ప్రభుత్వ దృష్టికి తీసు కెళ్లి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలనుకొనసాగించేలా,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలం లో ఆర్థిక సహాయంఅందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారుతి వెంకట్ రెడ్డి, కూరెళ్ల వెంకటాచారి రాయరపు వెంకన్న, పాల్వాయి రాబట్టు, నేలపట్ల లక్ష్మయ్య, వెన్న శ్రవణ్ రెడ్డి, గంగాధర్, మాదుగుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**సజావుగా మండల స్థాయి ప్రజావాణి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**

హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణి కి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులను అందించగా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కార చర్యలపై వర్చువల్ విధానంలో తహసిల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సజావుగా నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టి పెండింగ్ లో ఉండకుండా చూడాలన్నారు. అధికారులు హాస్టల్స్ లో మౌలిక వసతులు పరిశీలించి సంబంధిత వివరాల నివేదికను అందజేయాలన్నారు. హాస్టల్స్ లో వసతుల కల్పనకు అంచనా వేసి ఇంజనీరింగ్



అధికారులకు పంపించాలన్నారు. హాస్టల్స్ లో పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జి అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) శేషాద్రి, డిఆర్ఓ శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పనులు పున ప్రారంభం

**- బోడంపహాడ్ సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య**

**- పాల్గొన్న గ్రామ వార్డ్ సభ్యుల బృందం**



**ప్రజావాయిస్ /షాబాద్:**

షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో గతంలో నిలిచిపోయిన డంపింగ్ యార్డ్ నూతన పనులను సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య నేతుత్వంలో వార్డు సభ్యులు సమన్వయంతో పున ప్రారంభించారు గ్రామాన్ని ఆరోగ్యవంతంగా పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతీ ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు ఇళ్లలో చేరే తడి చెత్త మరియు పొడి చెత్తను వేరుచేసి బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా కేటాయించిన డంపింగ్ యార్డ్‌లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు పరిసరాలు శుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు శ్రీనివాస్, ఆనంద్, చంద్రకళనర్సింలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొని పనులను ప్రారంభించారు.

# పి ఆర్ సి నీ వెంటనే ప్రకటించాలి..

**కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి**

**పెండింగ్ లో ఉన్న ఆరు ( డి ఏ) లను వెంటనే ప్రకటించాలి**

**2003 డిఎస్సి వాళ్లకు ఓల్డ్ పెన్షన్ విధానం అమలు చేయాలి**

**(సిపిఎస్) విధానం రద్దుచేసి (ఓపిఎస్) అమలు చేయాలి**

**టీఎస్ యుటిఎఫ్ డిమాండ్!**

**ప్రజా వాయిస్.. వనపర్తి**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు హక్కుగా రావలసిన పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న ఆరు డిఎలను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య డిమాండ్ చేశారు.వ సోమవారం వీపనగండ్ల మండలంలోని కల్వరాల, గోపాల్ దీన్నే, గోవర్ధనగిరి, పుల్గర్ చార్లీ,సంపత్రావు పల్లి, సంగినేనిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తూ, నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారని కానీ మూడు సంవత్సరాలుగా వస్తున్న కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. 2003 డీఎస్సీ వాళ్ళకి ఓల్డ్ పెన్షన్ విధాన అమలు



చేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు పి. శ్రీనువాసులు,మండల అధ్యక్ష కార్యదర్శులు బి. రామచంద్రయ్య, వి. స్వామి నాయకులు దేవేందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి ప్రారంభం

**ప్రజా వాయిస్ దోమకొండ, ఆగస్టు 17**

ప్రజా సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుంచి దోమకొండ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఇకపై ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు స్వీకరిస్తామని ఎంపీడీవో ఎమ్మార్వో తెలిపారు. మండల స్థాయి ప్రజావాణిలో ఎంపీడీవో నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, వ్యవసాయ, విద్యుత్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్య తదితర శాఖలకు చెందిన అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, దరఖాస్తుదారుడికి ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీతో కూడిన రశీదు అందించనున్నారు. సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులు పరిష్కార చర్యలు చేపట్టనున్నారు. మండల స్థాయిలోనే వివిధ శాఖల అధికారులను కలిసి తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం కల్పించడంతో ప్రజలకు సమయం, వ్యయభారం తగ్గనుంది. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. దోమకొండ పరిధిలోని ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 9 మంది తమ ఫిర్యాదులను నమోదు చేశారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 3, విద్యుత్ శాఖ 3 , ఇందిరమ్మ ఇండ్ల గురించి 3 ఫిర్యాదు చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖలకు పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తహసీల్దార్ స్వప్న, ఎంపీ ఓ రవికుమార్, ఎంఈఓ, వైద్యాధికారి, అటవీ శాఖ,పశువైద్యాధికారి , సీడీపీవో , ఏపీవో , తదితరులు హాజరయ్యారు.

